తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్
ఆదివారం
23 మార్చి 2025
సంపుటి : 268
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00
Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# బీజేపీది జనాభా జరిమానా విధానం



- మనది ఒకే దేశం..దాన్ని గౌరవిద్దాం
- కానీ పునర్విభజనను అంగీకరించొద్దు
- అది రాజకీయ అంతరాలను పెంచుతుంది
- దక్షిణాది రాష్ట్రాలు ఐక్యంగా పోరాడాలి : సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్
నియోజకవర్గాల పునర్విభజనలో బీజేపీది జనాభా జరిమానా విధానమని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మనందరిది ఒకే దేశమనీ, దాన్ని గౌరవిద్దామనీ, అయితే పునర్విభజనను అంగీకరించొద్దని -మిగతా 2 లో

## దక్షిణాదికి నష్టం

# మరో పాతికేండ్లు ఆ ఊసే వద్దు

- పారదర్శకత అవసరం
- అందరినీ భాగస్వాములను చేయాల్సిందే
- జనాభాను నియంత్రించిన రాష్ట్రాలను శిక్షించడం తగదు
- పునర్విభజనపై స్టాలిన్ నేతృత్వంలో అఖిలపక్ష భేటీ తీర్మానం



చెన్నై
నియోజకవర్గాల ప్రక్రియలో పారదర్శకత ప్రదర్శించాలని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని జేఏసీ డిమాండ్ చేసింది. మరో పాతిక సంవత్సరాల వరకూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టవద్దని కోరింది. ఈ మేరకు శనివారం చెన్నరులో జరిగిన జేఏసీ సమావేశం ఓ తీర్మానాన్ని ఆమోదించింది. పారదర్శకత లోపించిన పునర్విభజన ప్రక్రియను తీర్మానం వ్యతిరేకించింది. కీలక రాష్ట్రాల అభిప్రాయాలు తీసుకోవడంలో కేంద్రం విఫలమైందని విమర్శించింది. పార్లమెంటరీ నియోజకవర్గాల్లో మార్పులు నిస్పాక్షికంగా, న్యాయసమ్మతంగా ఉండాలని, బహిరంగ ప్రక్రియ ద్వారా వాటిని చేపట్టాలని అభిప్రాయపడింది. ఆ ప్రక్రియలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు, ఇతర సంబంధీకులను భాగస్వాములను చేయాలని సూచించింది. జనాభా ప్రాతిపదికన రాష్ట్రాల పార్లమెంటరీ ప్రాతినిధ్యాన్ని -మిగతా 2 లో

## తెలంగాణలో మళ్లీ అధికారం

# బీఆర్ఎస్‌దే

- ఒంటరిగానే పోటీ చేసి గెలుస్తాం
- ఏపీలో కూటమి వల్లనే బాబు విజయం
- కోరుకంటి చందర్ బృందంతో కేసీఆర్



గజ్వేల్,
: రాబోయే రోజుల్లో అధికారం మళ్లీ బీఆర్ఎస్‌దే అని పార్టీ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తేల్చిచెప్పారు. రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు . 'గోదావరి కన్నీటి గోస' పేరుతో గోదావరి నది నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్ర నిర్వహించి.. శనివారం మధ్యాహ్నం ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. వ్యవసాయ క్షేత్రంలో కోరుకంటి చందర్ పాదయాత్ర బృందంతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. బెల్లం ఉన్న దగ్గరకే
-మిగతా 2 లో




## డీలిమిటేషన్‌పై హైదరాబాద్‌లో

# రెండో సదస్సు

- పునర్విభజనతో నష్టపోయే రాష్ట్రాల హక్కుల రక్షణకు భారీ బహిరంగ సభ
- జాతీయ స్థాయిలో సమన్వయం..
- కార్యాచరణ అమలుకు ఢిల్లీలో కార్యాలయం
- సీఎం రేవంత్‌రెడ్డి సూచనలకు సదస్సులో ఆమోదం

హైదరాబాద్
నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి దక్షిణాది రాష్ట్రాలతో పాటు నష్టపోయే ఇతర రాష్ట్రాల హక్కులను కాపాడుకునే క్రమంలో రెండో సదస్సుకు హైదరాబాద్ వేదిక కానుంది. పునర్విభజనకు సంబంధించి చెన్నైలో శనివారం నిర్వహించిన సదస్సు ఈ మేరకు తీర్మానించింది. సదస్సులో ప్రసంగించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పునర్విభజనతో నష్టపోనున్న రాష్ట్రాల ప్రజల అభిమతానికి అనుగుణంగా
-మిగతా 2 లో



# పలు పద్దులకు శాసనసభ ఆమోదం

- వైద్యారోగ్యశాఖలో త్వరలో ఖాళీల భర్తీ
- అన్ని పంటలకు మద్దతు ధర
- పద్దులపై మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర రావు
- సోమవారానికి సభ వాయిదా

హైదరాబాద్
రాష్ట్ర బడ్జెట్‌కు సంబంధించి పలు పద్దులను శనివారం శాసనసభ ఆమోదించింది. వైద్యారోగ్యశాఖ, రవాణా, కార్మికశాఖ, వ్యవసాయం, సహకారశాఖ తదితర శాఖల పద్దులపై సభలో జరిగిన చర్చకు వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రవాణాశాఖ మంత్రి
-మిగతా 2 లో



# రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

- నిధులకు కొరత లేదన్న డిప్యూటీ సీఎం
- రంజాన్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశం

హైదరాబాద్,
దావత్ ఏ ఇఫ్తార్ ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శనివారం అసెంబ్లీ సమావేశ మందిరంలో ఇఫ్తార్ విందు, రంజాన్ పండుగ ఏర్పాట్లను ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ
-మిగతా 2 లో



# స్టాలింగ్ మీటింగ్‌లో పాల్గొన్న అందరికీ అవినీతి చరిత్ర

బీజేపీ అధ్యక్షుడి రేసులో నేను లేను : బండిసంజయ్

హైదరాబాద్,
స్టాలిన్ మీటింగ్‌లో అందరూ దొంగలేనని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ అంటూ గత కొద్దిరోజులుగా ప్రచారం జోరుగా సాగుతున్న క్రమంలో 'నేను రాష్ట్ర అధ్యక్ష రేసులో లేను, నాకే రావాలని కోరుకోవడం లేదు' అని తేల్చి చెప్పేశారు. అలాగే సోషల్ మీడియా, మీడియాలో వచ్చే పేర్లపై, ప్రచారం చేసుకునే నేతలపై అధిష్టానం -మిగతా 2 లో



# మందబలంతో ప్రజాస్వామ్యాన్ని నడపలేరు

- డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్ట వాటిల్లే ప్రమాదం
- కావాలనే కేంద్రం దక్షిణాది రాష్ట్రాలపై తీవ్ర వివక్ష
- మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్,
కేంద్రం ప్రభుత్వం ఎప్పటి నుంచో కక్షపూరిత ధోరణితో దక్షిణాది రాష్ట్రాలపై అవలంబిస్తుందని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు అని పేర్కొన్నారు. చెన్నైలో జరిగిన దక్షిణ భారతదేశ రాష్ట్రాల పార్టీల సమావేశానికి -మిగతా 2 లో



## మేకిన్ ఇండియాతో

# ఊదరగొట్టిన మోడీ

- తయారీ రంగం పూర్తిగా నిర్వీర్యం
- ఎక్స్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విమర్శలు

న్యూఢిల్లీ,
మేక్ ఇన్ ఇండియా పథకం కేవలం పబ్లిసిటీ కోసమేనని మోడీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. భారత్‌ని ప్రపంచ తయారీ కేంద్రంగా మారుస్తామన్న హామీ బిజెపి ఇప్పటికీ నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. '2014లో భారత్‌ని -మిగతా 2 లో

RNI. TELTEL / 2022 / 83463 జాతీయ దిన పత్రిక తరంగాలు Tharangalu Daily News Paper

# బీజేపీది జనాభా జరిమానా విధానం

(మొదటి తరువాయి)

సూచించారు. నియోజకవర్గాల పునర్విభజనపై శనివారం చెన్నైలో జరిగిన సదస్సులో ముఖ్యమంత్రి మాట్లాడారు. సీట్లు పెంచకుండా ఉన్న సీట్లలోనే పునర్విభజన చేయాలని కోరారు. జనాభా దామాషా ప్రాతిపదికన పునర్విభజనకు తాము వ్యతిరేకమని స్పష్టం చేశారు. ప్రొరేటా ప్రక్రియ రాజకీయ అంతరాలను పెంచుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాలన్నింటిపై దక్షిణాది రాష్ట్రాలు ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గాల పునర్విభజనపై అందరినీ ఏకధాటిపైకి తెచ్చిన తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. 1971లో జనాభాను నియంత్రించాలని దేశం నిర్ణయం తీసుకున్నప్పటి నుంచి దక్షిణాది రాష్ట్రాలు దాన్ని అమలు చేస్తే ఉత్తరాదిలోని పెద్ద రాష్ట్రాలు జనాభా నియంత్రణలో విఫలమయ్యాయని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలన్నీ వేగంగా ఆర్థికవృద్ధిని సాధించాయి.. జీడీపీ, తలసరి ఆదాయం, వేగంగా ఉద్యోగాల కల్పన, మెరుగైన మౌలిక వసతుల కల్పన, సుపరిపాలన, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణలో మంచి ప్రగతి సాధించాయని చెప్పారు. దేశ ఖజానాకు మనం పెద్ద మొత్తంలో నిధులు ఇస్తూ తక్కువ మొత్తాన్ని పొందుతున్నామన్నారు. తమిళనాడు పన్నుల రూపంలో కేంద్రానికి రూపాయి చెల్లిస్తే 29 పైసలే వెనక్కి వస్తుంటే%ొ% ఉత్తరప్రదేశ్‌కు రూపాయికి రూ.2.73, బీహార్ కు రూ.9.22, మధ్యప్రదేశ్‌కు రూ.2.79 వెనక్కి వెళుతున్నాయని తెలిపారు. అదే దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటకకు 14 పైసలు, తెలంగాణకు 41 పైసలు, కేరళకు 62 పైసలు వెనక్కి వస్తున్నాయని వివరించారు. దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం కేటాయింపులు, పన్ను చెల్లింపులు క్రమంగా తగ్గిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ ఆరోగ్య మిషన్ కేటాయింపుల్లోనూ ఉత్తరాది రాష్ట్రాలకే 60 నుంచి 65 శాతం నిధులు దక్కుతున్నాయని విమర్శించారు.

దక్షిణాది రాష్ట్రాల రాజకీయ కుదింపునకు దారితీసే పునర్విభజనను అంగీకరించబోమని సీఎం తేల్చిచెప్పారు. ప్రగతిని సాధిస్తున్న రాష్ట్రాలను ఈ ప్రక్రియ శిక్షిస్తోందనీ, ఇలాంటి అసమగ్రమైన పునర్విభజన ప్రక్రియ చేపట్టకుండా బీజేపీని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. 1976లో రాజకీయ తేడాలు రాకుండా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పునర్విభజన చేపట్టిందని గుర్తుచేశారు. 2001లో ప్రధానమంత్రి వాజ్‌పేయీ నేతృత్వంలోని ప్రభుత్వం పునర్విభజన ప్రక్రియను అలానే ప్రారంభించిందని తెలిపారు. బీజేపీ ప్రతిపాదిస్తున్న జనాభా దామాషా పద్ధతిలో పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాలు రాజకీయ గళం కోల్పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణాది వారిని ఉత్తరాది ద్వితీయ శ్రేణి పౌరులుగా తగ్గించి వేస్తుందని చెప్పారు. జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేపడితే ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు దేశంపై ఆధిపత్యం చెలాయిస్తాయన్నారు. బీజేపీ అనుసరిస్తున్న ఈ విధానానికి వ్యతిరేకంగా దక్షిణాది ప్రజలు, పార్టీలు, నాయకులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ప్రొరేటా విధానాన్ని పాటిస్తే సీట్ల మధ్య తేడా కేంద్ర ప్రభుత్వ ఏర్పాటును నిర్ణయిస్తుంది.. ఒక్క సీటు కూడా తేడాను చూపుతుందన్నారు. ఒక్క సీటుతో కేంద్ర ప్రభుత్వం పడిపోయిన చరిత్ర మన దేశంలో ఉందని గుర్తుచేశారు. కాబట్టి ప్రొరేటా విధానం కూడా దక్షిణాది రాజకీయ ప్రయోజనాలకు భంగం కలిగిస్తుందన్నారు.

# మరో పాతికేండ్లు ఆ ఊసే వద్దు

(మొదటి తరువాయి)

తగ్గించినట్లయితే జనాభా నియంత్రణ చర్యలను విజయవంతంగా అమలు చేసిన రాష్ట్రాలను అన్యాయంగా శిక్షించినట్టు అవుతుందని జేఏసీ తీర్మానం తెలిపింది. గతంలో చేసిన 42వ, 84వ, 87వ రాజ్యాంగ సవరణల వెనుక ఉన్న శాసన సంబంధమైన ఉద్దేశాలను ప్రస్తావిస్తూ జనాభా పెరుగుదలను స్థిరంగా ఉంచడానికి సమర్థవంతమైన చర్యలు తీసుకున్న రాష్ట్రాలకు రక్షణగా నిలిచేందుకు 1971 జనాభా లెక్కల ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాల సంఖ్యను ఫ్రీజ్ చేశారని వివరించింది. అయితే జనాభా నియంత్రణ లక్ష్యాన్ని నేటికీ సాధించనందున దానిని మరో పాతిక సంవత్సరాల పాటు కొనసాగించాలని తీర్మానం కోరింది. జనాభా నియంత్రణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసిన రాష్ట్రాల్లో జనాభా తగ్గిపోయిందని, ఇప్పుడు వాటిని శిక్షించడం సమంజసం కాదని తీర్మానం పేర్కొంది. సమావేశానికి హాజరైన రాష్ట్రాలకు చెందిన ఎంపీలతో కోర్ కమిటీని ఏర్పాటు చేయాలని, అది పార్లమెంటులో సమన్వయ వ్యూహాలు రూపొందించుకొని పునర్విభజన ప్రతిపాదనను వ్యతిరేకిస్తుందని తెలిపింది. కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో ప్రధాని నరేంద్ర మోడీకి వినతిపత్రం సమర్పిస్తారు. జేఏసీ సమావేశానికి హాజరైన రాజకీయ పార్టీలు తమ తమ శాసనసభలలో పునర్విభజన ప్రక్రియకు వ్యతిరేకంగా తీర్మానాలు చేసేం దుకు కృషి చేస్తాయి. సమన్వయ ప్రయత్నాల ద్వారా ప్రజాభిప్రాయాన్ని సమీకరిస్తాయి. పునర్విభజన కోసం చేసే ఏ ప్రయత్నమైనా ఫెడరలిజం, ప్రజాస్వామ్య సూత్రాలకు కట్టుబడి ఉండేదిగా ఉండాలని తీర్మానంలో స్పష్టం చేశారు. ముసాయిదా ప్రతిపాదనను డీఎంకే పార్లమెంటరీ పార్టీ నాయకురాలు కనిమొళి చదివి వినిపించారు. పునర్విభజన ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, అందులో అన్ని రాష్ట్రాలు, రాష్ట్ర ప్రభుత్వాలు, సంబంధిత వ్యక్తులు భాగస్వాములు కావాలని ఆమె అన్నారు. ఈ సమావేశంలో కేరళ, తెలంగాణ, పంజాబ్ ముఖ్య మంత్రులు పినరయి విజయన్, ఎనుముల రేవంత్‌రెడ్డి, భగవత్ మాన్, కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీ.కే. శివకుమార్‌లతో పాటు బీఆర్‌ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీ రామారావు, వైసీపీ, కాంగ్రెస్, సీపీఐ (ఎం), సీపీఐ, బీజేడీ, ఆప్ పార్టీల నేతలు పాల్గొన్నారు. ఈ సమావేశం చారిత్రాత్మకం

**సమాఖ్య మూలాలకు రక్షణ కవచం : తమిళనాడు సీఎం స్టాలిన్**

జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిపితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయాలకు అతీతంగా దీనిని ముక్తకంఠంతో వ్యతిరేకించాలని కోరారు. నియోజకవర్గాలపై కేంద్రం చేస్తున్న ప్రకటనలు గందరగోళానికి ఆస్కారమిస్తున్నాయని చెప్పారు. వచ్చే సంవత్సరం లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని గుర్తు చేస్తూ భారత సమాఖ్య మూలాలను పరిరక్షించే దిశగా ఈ సమావేశం చరిత్రలో నిలిచిపోతుందని స్టాలిన్ తన ప్రసంగంలో అన్నారు. పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గిపోతే వాటి రాజకీయ శక్తి కూడా క్షీణిస్తుందని చెప్పారు. జాతి దృష్టిని ఆకర్షించేం దుకు అవసరమైన రాజకీయ బలం లేనందు వల్లనే న్యాయాన్ని కోరుతున్న రాష్ట్రాల అభిప్రా యాలను బేఖాతరు చేస్తున్నారని తెలి పారు. రాష్ట్రాలకు తగినంత రాజకీయ బలం లేక పోవడం వల్లనే కేంద్రం ఉదాశీనంగా వ్యవహరి స్తోందని, మణిపూర్‌లో గత రెండు సంవత్సరా లుగా కొనసాగుతున్న హింసాకాండే ఇందుకు ఉదాహరణ అని చెప్పారు. 'పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గితే అనేక అనర్థాలు జరుగుతాయి. కేంద్రం నుండి మనకు న్యాయంగా రావాల్సిన నిధుల కోసం పోరా డాల్సి వస్తుంది. మన అంగీకారంతో నిమిత్తం లేకుండా అవాంఛనీయ చట్టాలు చేస్తారు. మనల్ని అర్థం చేసుకోలేని వారు తీసుకునే నిర్ణయాలు మన ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతాయి.

# పలు పద్దులకు శాసనసభ ఆమోదం

(మొదటి తరువాయి)

పొన్నం ప్రభాకర్, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమాధానమిచ్చారు. అనంతరం పద్దులను ఆమోదించడంతో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సభను సోమవారానికి వాయిదా వేశారు. మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ, వైద్యారోగ్యశాఖలో ఖాళీల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయనున్నట్టు తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ లో చికిత్సల ధరలను 22 శాతం పెంచడంతో పాటు 163 రకాల చికిత్సలను దాని పరిధిలోకి తెచ్చినట్టు తెలిపారు. అదనంగా రూ.487.29 కోట్లు కేటాయించినట్టు చెప్పారు. నెట్ వర్క్ ఆస్పత్రులను పెంచినట్టు వెల్లడించారు. ఇప్పటికే 8 వేల పైగా ఖాళీలను భర్తీ చేయగా, మరో 6 వేల ఖాళీల భర్తీ ప్రక్రియ కొనసాగుతున్నదని చెప్పారు. గతంలో కన్నా నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనలు కఠినతరంగా మారినా 8 మెడికల్ కాలేజీలకు అనుమతి తెచ్చుకున్నట్టు తెలిపారు. కొత్తగా 16 నర్సింగ్ కాలేజీలు, 28 పారామెడికల్ కాలేజీలు ప్రారంభించినట్టు తెలిపారు. 27 ఎకరాల విస్తీర్ణంలో రూ.2,700 కోట్లతో ఉస్మానియా ఆస్పత్రి నూతన భవన నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుందన్నారు. డయాలసిస్ రోగులకు శస్త్రచికిత్సల కోసం రూ.33 కోట్లతో 7 వాస్క్యులర్ సెంటర్లు, కొత్తగా 16 డయాలిసిస్ సెంటర్లకు మంజూరుతో పాటు 89 డయాలసిస్ మిషన్లను అందుబాటులోకి తెచ్చినట్టు వెల్లడించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నష్టాల్లోంచి ఆర్టీసీని లాభాల బాటలోకి రాబోతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పెండింగ్ బకాయిల చెల్లింపులు, కారుణ్య నియామకాలు తెలిపారు. డిపోలను ప్రయివేటీకరిస్తున్నారని చేస్తున్న ఆరోపణలు నిజం కాదనీ, 8 డిపోలను ఇ ఛార్జింగ్ కోసం ఎంపిక చేసినట్టు తెలిపారు. కొత్తగా 2 డిపోలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. బస్సుల సంఖ్యను పెంచుతామని హామీ ఇచ్చారు. రోడ్డు భద్రతా అవగాహనా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించినట్టు తెలిపారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం కోసం వేసిన కమిటీ సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. కార్మికశాఖకు సంబంధించిన పొన్నం ప్రభాకర్ సమాధానమిస్తూ, కార్మికుల సంక్షేమం కోసం మూడు రకాల సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కార్మికులకు కనీస వేతనాల కోసం చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# మందబలంతో ప్రజాస్వామ్యాన్ని నడపలేరు

(మొదటి తరువాయి)

కేటీఆర్ హాజరై మాట్లాడారు. కేసీఆర్ ఆధ్వర్యంలో 14ఏండ్ల పాటు తెలంగాణ ఉద్యమం నడిపించారని గుర్తుచేశారు. 14 సంవత్సరాల అనంతరం తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చుకున్నామని పేర్కొన్నారు. తమిళనాడు ప్రజలనుంచి అనేక అంశాలు స్ఫూర్తి తీసుకుంటామని తెలిపారు. అస్తిత్వం, హక్కుల కోసం కొట్లాడడంలో తమిళనాడు స్ఫూర్తిని చ్చిందన్నారు. ద్రవిడ ఉద్యమం సమైక్య దేశంలో తమ హక్కులు సాధించడానికి రాష్ట్రాలకు ఒక దిక్సూచీ లెక్క పని చేస్తుందన్నారు. డీలిమిటేషన్ వల్ల అనేక నష్టాలు, కేంద్ర ప్రభుత్వ వివక్షపూరిత విధానాలతో దక్షిణాది రాష్ట్రాలకు అనేక నష్టాలు కలుగుతాయని స్పష్టంచేశారు. మనమంతా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నా మని, ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు అని పేర్కొన్నారు. దేశానికి 36 శాతం జీడీపీలో భాగస్వామ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతున్నాయని పేర్కొన్నారు. డీలిమిటేషన్ కేవలం పార్లమెంట్ ప్రాతినిధ్యం తగ్గడమే కాదు.. ఆర్థికపరమైన నిధుల కేటాయింపుల్లో తీవ్రమైన నష్టం జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. మొదటి నుంచి దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతుందన్నారు. ఎన్డీఏ పాలనలో దక్షిణాది రాష్ట్రాలపై వివక్ష మరింత పెరిగిందన్నారు. వివక్షను కొనసాగించేందుకు డీలిమిటేషన్ అంశాన్ని ముందుకు తీసుకొస్తుందన్నారు. బుల్లెట్ రైలు వంటి ప్రాజెక్టులను ఉత్తరాదికే పరిమితం చేయడం ఒక ఉదాహరణ అని.. జనాభా దామాషా ప్రకారం డీలిమిటేషన్ జరిగితేనే దేశ సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలుగుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.ం

## స్టాలింగ్ మీటింగ్‌లో పాల్గొన్నఅందరికీ అవినీతి చరిత్ర

(మొదటి తరువాయి)

సీరియస్‌గా ఉందని వెల్లడించారు. డీలిమిటేషన్‌పై చెన్నైలో తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన జరుగుతున్న దక్షిణాది రాష్ట్రాల సమావేశంపై స్పందించారు. స్టాలిన్ మీటింగ్‌లో ఉన్నది అందరూ దొంగలే అంటూ కామెంట్స్ చేశారు. లిక్కర్ స్కామ్, ల్యాండ్ స్కామ్ ముఠాలు మీటింగ్ పెట్టుకున్నాయని దుయ్యబట్టారు. మీటింగ్‌లో పాల్గొన్న పార్టీలకు అవినీతి చరిత్ర ఉందన్నారు. కేసీఆర్ కుటుంబానికి నోటీస్ ఎందుకు ఇవ్వవు రేవంత్ అని ప్రశ్నించారు. డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభమే కాలేదని తెలిపారు. తమిళనాడులో డీఎంకే వెయ్యి కోట్ల లిక్కర్ స్కామ్ చేసిందని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏర్పడి 15 నెలలు అయినా రైతులను పట్టించుకోవడం లేదని కేంద్రమంత్రి

# తెలంగాణలో మళ్లీ అధికారం బీఆర్‌ఎస్‌దే

(మొదటి తరువాయి)

ఈగలు వస్తాయి. తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు. పదేళ్లు తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవు. తెలంగాణ ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుంది. తెలంగాణ కోసం ఎప్పటి–కై–నా పోరాడేది బీఆర్‌ఎస్ మాత్రమే. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలి. అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదు. మేనిఫెస్టోలో పెట్టనున్న రైతుబంధు, కల్యాణ లక్ష్మి ఇచ్చిన ఘనత బీఆర్‌ఎస్‌దే. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి అని కేసీఆర్ సూచించారు. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడు కాదు. బలవంతంగా మనల్ని ఆంధ్రాలో కలిపారు. ఈ నేలపై ఎవరు శాశ్వతం కాదు. ఆనాడు మోడీ నా మెడపై కత్తి పెట్టినా.. తెలంగాణ కోసం నేను ఎక్కడ వెనకడుగు వేయలేదు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్‌ఎస్ మాత్రమే. రామగుండం లో గెలిచిన ఎమ్మెల్యే ఓ సన్నాసి. తెలంగాణని ఆనాడు ఇందిరాగాంధీ మోసం చేసింది అని కేసీఆర్ ధ్వజమెత్తారు.తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. పదేళ్ల పాలనలో ఎలాంటి ఇబ్బందులు లేవని.. ఇప్పుడు రాష్ట్రం సమస్యల వలయంలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది భారాస మాత్రమేనని పేర్కొన్నారు. అందరూ ఒక్కో కేసీఆర్‌ల తయారు కావాలన్నారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని నేతలకు దిశానిర్దేశం చేశారు.ం

## డీలిమిటేషన్‌పై హైదరాబాద్‌లో
# రెండో సదస్సు

(మొదటి తరువాయి)

ఈ సదస్సును హైదరాబాద లో నిర్వహిస్తామనీ, అనంతరం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇందుకు సదస్సులో పాల్గొన్నవారంతా మద్దతు తెలపడంతో పునర్వి భజన సదస్సు, సభకు హైదరాబాద్ వేదికగా మారనుంది. పునర్వి భజనపై దక్షిణాదితో పాటు నష్టపోయే ఇతర రాష్ట్రాల గళాన్ని బలంగా వినిపించేం దుకు ఆయా రాష్ట్రాల్లోని అన్ని పార్టీల ఎంపీలతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. దేశ రాజధాని ఢిల్లీలోనే అన్ని రాజకీయ పరమైన నిర్ణయాలు జరుగుతా యనీ, ఈ నేపథ్యంలో అక్కడ కార్యకలాపాలను ఎప్పటి కప్పుడు గమనిస్తూ, పరస్పరం సమన్వయం చేసుకుంటూ భవిష్యత్ కార్యాచరణ రూపకల్పనకు ఎంపీలతో కూడిన కమిటీ పని చేయాలనీ, ఇందుకు ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలని సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఇందుకు సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రులు, నాయకులు అంగీకరించడంతో ఢిల్లీలో ఆ కార్యాలయం

# రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

(మొదటి తరువాయి)

సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి సమీక్షించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరత లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆహారంలో నాణ్యత, ప్రోటోకాల్, సౌకర్యాల కల్పనలో అధికారులు ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఏర్పాట్లలో అధికారులు ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని, చిన్న పొరపాటుకు అవకాశం లేకుండా చూడాలని డిప్యూటీ– సీఎం తెలిపారు. లా అండ్ ఆర్డర్, ఎలక్ట్రిసిటీ–, మంచినీరు వాటి అంశాలు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కోరారు. ఏర్పాట్లలో ఎలాంటి అనుమానాలు, ఇబ్బందులు ఎదురైనా అధికారులు మొహమాట పడకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఏర్పాట్లకి సంబంధించి రోజువారి సమీక్షను ప్రభుత్వ సలహాదారు, ఏర్పాట్ల కమిటీ– వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ రోజువారి సమీక్ష చేస్తారని తెలిపారు.సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, దావత్ ఏ ఇఫ్తార్ కు కూడా ఘనంగా ఏర్పాట్లు– చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ మా ప్రభుత్వం దావత్ ఏ ఇఫ్తార్ ను ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. సమావేశంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## మేకిన్ ఇండియాతో
# ఊదరగొట్టిన మోడీ

(మొదటి తరువాయి)

గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తయారుచేస్తానని 10 హామీలిచ్చింది. వాటిల్లో బిజెపి ఏవీ నెరవేర్చలేదు. బిజెపి మేక్ ఇన్ ఇండియా అనే స్కీమ్‌ని డెలివరీ కంటే ప్రచారానికే ప్రాధాన్యతనిస్తుందనడానికి ఒక క్లాసిక్ ఉదాహరణ' అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మోడీ హయాంలోనే భారత్ తయారీ రంగంలో ఉపాధి, తయారీ వాటా మరింత దిగజారిందని ఖర్గే విమర్శించారు. పిఎస్‌యులు అమ్ముడవుతున్నాయి. ఎంఎస్‌ఎంఇలు ఇబ్బందులెదుర్కొంటున్నాయి. అధికార యంత్రాంగంలో అడ్డంకులు నిత్యకృత్యంగా మారాయి. భారతీయ ఎంటర్‌ప్రెన్యూర్స్ విదేశాలకు వెళ్లి అక్కడ కంపెనీలు ఏర్పాటు– చేస్తున్నారు. దీంతో ఎగుమతులు పతనమవుతున్నాయి అని ఖర్గే ఆరోపించారు. గుర్తించిన 14 ప్రభుత్వ రంగాల్ని ప్రయివేటీకరణ చేసిన తర్వాత 12 రంగాలు ముందుకు సాగడంలో విఫలమైన తర్వాత కూడా.. 1.97 లక్షల కోట్ల విలువైన పిఎల్‌ఐ (పోస్టల్ లైఫ్ ఇన్సురెన్స్)ని ప్రయివేటీ–కరణకే ప్రభుత్వం మొగ్గుచూపుతుందా? దీనికి సంబంధించి ఫేజ్ 1 ముగించిందా? గత 50 ఏళ్లలో లేనంతగా భారత్ ఎగుమతుల వాటా ఇప్పుడెందుకు కనిష్టస్థాయికి పడిపోయింది? అని ఖర్గే మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. యుపిఎ హయాంలో చరిత్రలో గుర్తుండిపోయే విధంగా భారత్ వేగంగా అభివృద్ధి చెందిదనేది వాస్తవం. నిజమైన ఆత్మనిర్భర్ భారత్ కాంగ్రెస్ హయాంలోనే ఉందని మోడీ గ్రహించొచ్చు అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు మీడియా నివేదికలను కూడా పోస్టుకు జత చేశారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL/2022/83463

# సదరన్ క్యాంప్ లో దివ్యాంగులకు అవసరమైన వసతులు ఏర్పాటు

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-నిర్ధారణ పరీక్షల తర్వాత యూ.డి.ఐ.డి. కార్డు జనరేట్**
**-సదరం క్యాంప్ ఏర్పాట్లపై పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి 22 (తరంగాలు) ఖమ్మం :**
సదరం క్యాంప్ నిర్వహణ సమయంలో దివ్యాంగులకు అవసరమైన వసతులను కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సదరం క్యాంప్ ల కోసం జిల్లా ప్రధాన ఆసుపత్రి వద్ద చేయవలసిన ఏర్పాట్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ,శిక్షణా కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ... దివ్యాంగులకు అందించే యూ.డి.ఐ.డి.కార్డులు మన రాష్ట్రంలో మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా ఉపయోగపడతాయని ,నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు ఆసుపత్రిలో నిర్ధారణ పరీక్ష కోసం సదరం స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని అన్నారు.దివ్యాంగులు నిర్ధారణ పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చినప్పుడు వారికి అవసరమైన వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఆసుపత్రిలో వికలాంగత్వం నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు,పరికరాలు ఉండేలా చూడాలని,క్యాంపు సమయంలో దివ్యాంగులకు రిసెప్షన్ సెంటర్,కుర్చీలు,నీడ కోసం ఏర్పాటు, త్రాగునీరు,టాయిలెట్స్,ర్యాంప్ వంటి వసతులు కల్పించాలని అన్నారు.నిర్ధారణ పరీక్షలు అనంతరం ప్రతి దివ్యాంగుడి యొక్క వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో వివరాలను,దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా యూ.డి.ఐ.డి.పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య,జిల్లా సంక్షేమ అధికారి కె.రాంగోపాల్ రెడ్డి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కిరణ్ కుమార్,వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు,డిప్యూటీ సూపరింటెండెంట్ డా.కిరణ్ కుమార్,డా.రాంబాబు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# బుల్లెట్ వాహనాల మోడిఫైడ్ సైలెన్సర్లు తొలగింపు

**జరిమానా విధించిన ట్రాఫిక్ పోలీసులు**



**ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి 22(తరంగాలు) ఖమ్మం :**
మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చిన బుల్లెట్ వాహనాల సైలెన్సర్లను తొలగించి,జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు తెలిపారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మోడిఫైడ్ సైలెన్సర్లతో నడిపే బుల్లెట్ వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.కొందరు యువకులు వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పుచేసి.. వింత శబ్దం వచ్చే వాటిని అమర్చి,రోడ్లపై అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అందులో భాగంగా శనివారం 20 మోడిఫైడ్ సైలెన్సర్లు తొలగించి ఒక్కో వాహనదారుడికి రూ.1,000 జరిమానా విధించారమని తెలిపారు.ఇప్పటికే సుమారు 300 మోడిఫైడ్ సైలెన్సర్లు తొలగించడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై రవి,సాగర్,పాల్గొన్నారు.

# యువత నైపుణ్యాలను పెంచేందుకు స్కిల్ హబ్

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-యువతకు శిక్షణతో పాటు ఉపాధి అందించేలా కృషి**
**-స్కిల్ హబ్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్**




**ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి 22(తరంగాలు) ఖమ్మం :**
జిల్లాలోని యువత నైపుణ్యతను పెంచేందుకు స్కిల్ హబ్ ఉపయోగపడు తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్,ఖమ్మం రేవతి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ ను ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట లతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ....స్కిల్ హబ్ లో అందించాల్సిన శిక్షణకు విద్యార్థులు,యువత ఎంపిక,మార్గదర్శకాలను నిర్దేశించడం కోసం కమిటీ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.పదవ తరగతి,ఇంటర్ తర్వాత ఆసక్తి చూపే పిల్లలకు ఆంగ్లంలో మాట్లాడటం,కోడింగ్ లో బేసిక్స్ నేర్పించేందుకు వీలుగా స్కిల్ హబ్ లో కోడింగ్ ల్యాబ్,ఇంగ్లీష్ లెర్నింగ్ యాప్ లను ఏర్పాటు చేశామని అన్నారు.క్లాస్ 4 ఉద్యోగులు,పారిశుద్ధ కార్మికుల పిల్లలకు ఉచితంగా కోర్సులు శిక్షణ అందించడం జరుగుతుందని, ప్రతి విద్యార్థిపై 6 నుంచి 8 వేల వరకు ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు.కోర్సులలో శిక్షణ అందించడంతో పాటు సంబంధిత యువతకు ఉపాధి లభించేలా కూడా మన వంతు సహాయం అందిస్తామని అన్నారు.స్కిల్ హబ్ ను పూర్తి స్థాయిలో వినియోగించుకొనే విధంగా చూడాలని అన్నారు.స్కిల్ హబ్ లో శిక్షణ అందించడంతో పాటు ఉపాధి అవకాశాలు కూడా అందించగలిగితే విద్యార్థులకు మరింతగా ఉపయోగ పడుతుందని,ఆ దిశగా కార్యాచరణ అమలు చేయాలని అన్నారు.సమ్మర్ హాలీడేస్ సందర్భంగా పిల్లలకు కూడా శిక్షణ అందించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. కోడింగ్, ట్యాలీ,పైథాన్ ,మైక్రోసాఫ్ట్,ఆంగ్ల భాష,కమ్యూనికేషన్ స్కిల్స్ లలో శిక్షణ అందిస్తూ విద్యార్థులకు సర్టిఫికేషన్ అందే దిశగా కోర్సుల రూపకల్పన జరగాలని అన్నారు.స్కిల్ సబ్ లో మంచి నైపుణ్యం గల సిబ్బందిని నియమించాలని కలెక్టర్ తెలిపారు.ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట,జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్,జెడ్పీ సిఇఓ దీక్షా రైనా,కార్పొరేటర్ గోళ్ల చంద్రకళ,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష రాస్తూ ఫిట్స్‌తో పడిపోయిన విద్యార్థి



**ఖమ్మం జిల్లా బ్యూరో మార్చి/22(తరంగాలు) ఖమ్మం : నేలకొండపల్లి :**
పదవ తరగతి పరీక్షకు హాజరైన ఓ విద్యార్థి పిట్స్‌తో పడిపోగా,చికిత్స చేయించి ఉపాధ్యాయులు ఆతర్వాత పరీక్ష రాయించిన ఘటన ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో చోటు చేసుకుంది.మండలంలోని రాయగూడెం ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న బోయిన ధనుష్ (చెరువుమాధారం) పదవ తరగతి పరీక్ష రాసేందుకు పరీక్ష కేంద్రానికి చేరుకున్నాడు.పరీక్ష ప్రారంభమైన అరగంటకు విద్యార్థి ఫిట్స్‌తో పడిపోగా స్థానికంగా చికిత్స చేయించినా ఫలితం లేక 108లో నేలకొండపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.అక్కడ డాక్టర్ రాజేష్ చికిత్స చేశాక పరీక్ష ఉందని చెప్పడంతో సెలైన్ బాటిల్‌తో ధనుష్‌ను పరీక్షా కేంద్రానికి పంపించారు.పరీక్ష పూర్తయ్యాక మళ్లీ ఆస్పత్రికి తీసుకొచ్చి పరీక్షలు చేయించగా ఎంఈఓ బి.చలపతిరావు, ఎంపీడీఓ ఎం.యర్రయ్య విద్యార్థిని పరామర్శించి ఇప్పుడు ఇబ్బంది ఏం లేదు అని చెప్పారు.

# నీటిని పొదుపు చేయడం ప్రతి ఒక్కరి సామాజిక భాధ్యత






**అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి**

**హనుమకొండ ప్రతినిధి,22మార్చి,తరంగాలు:**
నీటిని పొదుపు చేయడం మన అందరి సామాజిక బాధ్యత అని వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్,కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు,అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి అన్నారు.అంతర్జాతీయ నీటి దినోత్సవం సందర్బంగా హనుమకొండ బాలసముద్రంలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో నీటి వినియోగం పట్ల వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్,కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా శుద్ధిచేసిన చేసిన నీరు అడగడం మన హక్కు,నీటిని వృధా దుర్వినియోగం చేయమని పిల్లలచే ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 22న అంతర్జాతీయ నీటి దినోత్సవం జరుపుకుంటారని,నీటి సంరక్షణ,నిర్వహణ, అందరికీ తాగు నీరు అందించాల్సిన బాధ్యతపై ప్రజల్లో అవగాహన పెంచడం దీని లక్ష్యమన్నారు. మరోవైపు,వినియోగదారుల హక్కులు మనకు నాణ్యమైన సేవలు,సరైన ధరలు,మోసపోకుండా ఉండే హామీ కల్పించే హక్కులను గుర్తు చేస్తాయని తెలిపారు.ఈ రెండు అంశాలను కలిపి చూస్తే, శుద్ధమైన తాగునీరు పొందటం వినియోగదారుల ప్రాథమిక హక్కుల్లో ఒకటి.నీటి ప్రాముఖ్యత, వినియోగదారుల హక్కులు,శుభ్రమైన నీరు ప్రాథమిక హక్కు,ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, శుద్ధమైన తాగునీరు లభించకపోవడం వల్ల ప్రతి సంవత్సరం లక్షలాది మంది ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు.ది ఆరోగ్యపరంగా ఒక వినియోగదారుల హక్కు అని ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందకపోతే,ప్రభుత్వం, ప్రైవేట్ కంపెనీలు బాధ్యత వహించాలని,నీటి ధరలు,మోసపూరిత వ్యాపారం చేయరాదని కొన్ని ప్రైవేట్ సంస్థలు అధిక ధరలకు నీటిని విక్రయించడం,నకిలీ బ్రాండ్ల ద్వారా మోసం చేయడం జరుగుతోందని తెలిపారు. వినియోగదారులుగా మన హక్కులను తెలుసుకుని,ఐఎస్ఐ లేదా బిఐఎస్ ప్రమాణాలు ఉన్న బ్రాండ్‌లను మాత్రమే ఉపయోగించాలని సూచించారు.నీటి అధిక వినియోగంలో బాధ్యతైన వినియోగం చేయాలి నీటిని నిర్లక్ష్యంగా వాడటం వలన భవిష్యత్తు తరాలకు అందుబాటులో లేకపోవచ్చన్నారు. వినియోగదారులుగా మన బాధ్యత ఏమిటంటే, అనవసరమైన నీటి వాడకాన్ని తగ్గించడం,రీసైక్లింగ్ చేయడం,పర్యావరణానికి హాని కలిగించే పరిశ్రమలను మనం ప్రశ్నించడం అని గుర్తు చేశారు. వినియోగదారుల హక్కుల సంఘాలు,ప్రభుత్వ సంస్థలు కలిసి నాణ్యమైన నీటి సరఫరాకు పూనుకోవాలని పిలుపునిచ్చారు.ప్రజలు సమాచార హక్కు చట్టం ద్వారా ప్రశ్నలు అడిగి,నీటి సరఫరా నాణ్యతపై సమాచారం పొందాలన్నారు.వినియోగ దారులుగా సహేతుకమైన ధరలు,శుద్ధమైన నీటి వితరణ,అవినీతి రహిత నీటి మేనేజ్‌మెంట్ కోసం మనం బాధ్యతగా కృషి చేయాలని,నీరు జీవితానికి ఆధారం,దాన్ని కేవలం ఒక వనరుగా కాకుండా, హక్కుగా గుర్తించాలని చెప్పారు.శుద్ధమైన తాగునీరు అందుబాటులో ఉంచడం ప్రభుత్వ బాధ్యత,దీన్ని వినియోగదారులు అడిగే హక్కు కలిగి ఉన్నారని,మన హక్కులను తెలుసుకొని,నీటి పరిరక్షణ కోసం సమాజంగా ముందుకు రావాలని కోరారు.నీటి సంరక్షణ-మన హక్కు,మన బాధ్యత! అని డాక్టర్ అనితా రెడ్డి తెలిపారు.పిల్లలకు అర్థం అయేలా నీటి దినోత్సవం ప్రాముఖ్యత గురించి, దానిలో పిల్లల బాద్యత గురించి తెలియచేసి, భాధ్యతను విస్మరించమని పిల్లలచే ప్రతిజ్ఞ చేపించినట్లు తెలిపారు.

# ఎంపీ వద్దిరాజు,సురేష్ రెడ్డి,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లకు సన్మానం

**-సన్మానించిన తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్**




**చెన్నై,22మార్చి,తరంగాలు:**
తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,కే.ఆర్.సురేష్ రెడ్డి,మాజీ మంత్రులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి,సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్,ఎమ్మెల్సీ సుంకర (శంభీపూర్)రాజు తదితర ప్రముఖులను శాలువాలతో సత్కరించారు.ద్రవిడ మున్నేట్ర కజగం (డిఎంకె) ప్రధాన కార్యదర్శి,ముఖ్యమంత్రి స్టాలిన్ ఆధ్వర్యాన చెన్నైలో జేఏసీ ఫర్ ఫేర్ డీలిమిటేషన్ పేరుతో శనివారం సమావేశం జరిగింది.నియోజకవర్గాల పునర్విభజన కారణంగా దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ అఖిల పక్ష సమావేశం ఏర్పాటైంది.ఐటీసీ గ్రాండ్ చోళా హోటల్ లో జరిగిన ఈ సమావేశానికి హాజరైన సందర్భంగా స్టాలిన్ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్, ఎంపీలు రవిచంద్ర,సురేష్ రెడ్డి,మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి,నిరంజన్ రెడ్డి,మాజీ ఎంపీ వినోద్ కుమార్,ఎమ్మెల్సీ రాజు తదితర ప్రముఖులను శాలువాలతో సత్కరించి,జ్ఞాపికలను బహుకరించారు.ఈ సందర్భంగా స్టాలిన్ వెంట ఆయన కుమారుడు,ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్,ఎంపీలు దయానిధి మారన్,కనుమొళి, తదితర ప్రముఖులు ఉన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మార్కెట్ చైర్మన్ తిరుపతి రెడ్డి





తొర్రూరు మార్చి 22 తరంగాలు న్యూస్

తొర్రూర్ మండలంలో మార్కెట్ చైర్మన్ తిరుపతి రెడ్డి పర్యటించి, పలు కుటుంబాలను పరామర్శించారు. పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి,హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచ్ సంతోష్ తండ్రి మరణించిన విషయం తెలుసుకుని, ఆయన కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. కుటుంబానికి తగినంత మద్దతుగా నిలిచేందుకు తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, దుఃఖ సమయంలో ప్రజలతో ఉండటం సమాజ సేవకుల బాధ్యత అని తెలిపారు. ఆయన వెంట పట్టణ అధ్యక్షులు,పలువురు నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాలను పెంపొందించేందుకు రూఫ్ టాప్ హార్వెస్టింగ్ కట్టడాలు

ఎంపీడీఓ మాలోతు శంకర్ నాయక్,తహసీల్దార్ వెంకటస్వామి




పర్వతగిరి,22మార్చి,తరంగాలు:

భూగర్భ జలాలను పెంపొందించేందుకు రూఫ్ టాప్ హార్వెస్టింగ్ కట్టడాలు దోహదపడుతాయని పర్వతగిరి తహసీల్దార్ వెంకటస్వామి,ఎంపీడీఓ మాలోతు శంకర్ నాయక్ అన్నారు.శనివారం పర్వతగిరి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో,తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో వర్షపు నీటిని భూమిలో ఇంకడానికి రూఫ్ టాప్ హార్వెస్టింగ్ కట్టడాలకు పర్వతగిరి తహసీల్దార్ వెంకటస్వామి,ఎంపీడీఓ మాలోతు శంకర్ నాయక్ ముగ్గు పోసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కట్టడాల ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. తద్వారా నీటి ఎద్దడికి అవకాశం ఉండదని చెప్పారు.విద్యార్థులకు,ప్రజలకు వీటిపై అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్తు తరాలకు నీటి వనరులు పుష్కలంగా లభించే విధంగా చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్,అనిల్ రావు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది,తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ







పర్వతగిరి,22మార్చి, తరంగాలు:

ప్రతి పేదోడికి కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలని, ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. శనివారం మండల పరిదిలోని పలు గ్రామాలలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ లబ్ధిదారుల నివాసాలకు వెళ్లి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ్యులు నాగరాజు ప్రత్యేక చొరవతో మండలంలో ఇప్పటి వరకు 174 మంది లబ్దిదారులకు 59 లక్షల రూపాయల పైచిలుకు చెక్కులను లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు.అదేవిధంగా 20 మందికి మంజూరు కాపీలు సుమారు 30 లక్షల పైచిలుక రూపాయలను పర్వతగిరి మండలానికి అందించినందుకు ఎమ్మెల్యే నాగరాజు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం,ప్రజల వద్దకే సంక్షేమ ఫలాలు అందే విధంగా ప్రజా ప్రభుత్వం ముందుకుసాగుతుందని అన్నారు.ప్రజా ప్రభుత్వంలో విద్య,వైద్యానికే పెద్దపీట వేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొంకపాక గ్రామ శాఖ అధ్యక్షులు పాషా,చౌటపల్లి సొసైటీ వైస్ చైర్మన్ మధుసూదన్ రావు,బూత్ కన్వీనర్ గంధం సంపత్,లింగయ్య,రావూరు మోత్యా తండా గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్,రవి వాంగోత్ రవి,వివిధ గ్రామాల నాయకులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మట్టిలో మాణిక్యం.. డాక్టర్ వినిత





-రసాయన శాస్త్రంలో డాక్టర్ పట్టా సాధించిన యువతి

-హర్షం వ్యక్తం చేస్తున్న ల్యాబర్తి ప్రజలు

వర్ధన్నపేట ప్రతినిధి, 22మార్చి, తరంగాలు:

మనిషి జీవితంలో క్రమశిక్షణతో కూడిన పట్టుదల గెలుపుకు సోపానం అవుతుందని నిరూపించారు విద్యా కుసుమం బడితపురం వినిత.వర్ధన్నపేట మండలంలోని ల్యాబర్తి గ్రామానికి చెందిన బడితపురం పద్మ ఉపేందర్ దంపతుల కుమార్తె వినిత.చిన్నతనం నుండే చదువుపై మక్కువ పెంచుకుంది.జఫర్ ఘడ్ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో 10వ తరగతి వరకు చదివింది.పదిలో అత్యుత్తమ మార్కులు సాధించడంతో హన్మకొండ ఎస్సార్ కాలేజీలో ఇంటర్ చదవడానికి ఫ్రీ సీట్ వచ్చింది.అందులోనూ ప్రతిభ కనబరచడంతో స్వల్ప ఫీజుతో చైతన్య యూనివర్సిటీలో డిగ్రీ చదవడానికి అవకాశం లభించింది.దాంతో చదువులో ఉన్నతంగా రాణించాలనే సంకల్పంతో డిగ్రీ పూర్తి చేసి అందులోనే రసాయన శాస్త్ర విభాగంలో సింథసిస్ అండ్ బయోలాజికల్ ఎవాల్యూయేషన్ ఆఫ్ సమ్ నావల్ పైరాజోల్లో, తాలజైన్ అండ్ క్వినోక్సిలిస్ డెరివేటివ్స్ అండ్ దెయిర్ మాలిక్యూలర్ డాకింగ్ స్టడీస్ అనే అంశంపై ప్రొఫెసర్ బి శ్రీనివాస్ పర్యవేక్షణలో పరిశోధన చేసింది.తీసుకున్న అంశంపై పరిశోధన విజయవంతంగా పూర్తి చేయడంతో శనివారం హైదరాబాద్ లోని చైతన్య యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎన్ఐపిఈఆర్ గౌహతి డైరెక్టర్,పీ హెచ్ డి ఎఫ్ఆర్ఇఎస్ లండన్ డాక్టర్ యుఎస్ఎన్ మూర్తి, టూరిజం,షుగర్,లేబర్,ఎంప్లాయిమెంట్ మాజీమంత్రి ఈ పెద్దిరెడ్డి చేతుల మీదుగా వినిత పీ హెచ్ డి డాక్టర్ పట్టా తీసుకున్నారు.దీంతో యూనివర్సిటీ ఛాన్సలర్సి డాక్టర్ పురుషోత్తమ్ రెడ్డి, చీఫ్ అడ్మనిస్ట్రేటర్ ఆఫీసర్ డాక్టర్ సాత్విక రెడ్డి, కుటుంబ సభ్యులు గ్రామస్తులు వినితకు అభినందనలు తెలిపారు.

# ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలి






-భావితరాల భవిష్యత్తుకు భరోసా కల్పించాలి

-బాలవికాస ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం

వర్ధన్నపేట ప్రతినిధి,22మార్చి,తరంగాలు:

ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టి భావితరాల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని బాలవికాస ప్రతినిధి పిట్టల రాణి సూచించారు.శనివారం ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా బాలవికాస స్వచ్ఛంద సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని ఇల్లంద గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులచే భారీ ర్యాలీ చేపట్టి వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి పై మానవ హారంగా ఏర్పడి నీటిని సంరక్షించుకుంటామని విద్యార్థులు, ఉపాధ్యాయులు,గ్రామస్థులచే ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా బాలవికాస ప్రతినిధి రాణి మాట్లాడుతూ ప్రాణ వాయువు తర్వాత నీరే మనకు ప్రాణాధారమని మనకు ఉన్న నీరు పరిమితమని, జలాన్ని వృధా చేయకుండా పరిమితంగా వాడుకోవాలని తెలిపారు.అదేవిదంగా వాన నీటిని సంరక్షించుకుంటూ నీటి కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు కంకణబద్ధులై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలవికాస ప్రతినిధులు అనురాధ, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రంప్ దురహంకారానికి, మోడీ ఫాసిజానికి వ్యతిరేకంగా భగత్ సింగ్, రాజ గురు,సుఖ దేవ్ ల 94 వ వర్ధంతి సభలు జరుపుదాం




ఆలేరు ఆర్సీ, మార్చి 22(తరంగాలు):

రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించి, నాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా,పరాయి పాలనను ఎదిరిస్తూ నవ యవ్వన ప్రాయం లోనే దేశ స్వాతంత్రం ,సమానత్వం కోసం నవ్వుతు ఉరికంభం ఎక్కి ఉరితాడును ముద్దాడి తమ అమూల్యమైన ప్రాణాలని తృణా ప్రాయంగా దేశం కోసం అర్పించిన విప్లవకారులు భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా గ్రామ గ్రామానా సభలు సమావేశాలు నిర్వహించాలని ప్రగతిశీల యువజన సంఘం పి.వై. ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్,జిల్లా అధ్యక్షులు మారుజొాడు సిద్దేశ్వర్, పి.డి.ఎస్.యు. జిల్లా అధ్యక్షులు మామిడాల ప్రవీణ్ కోరారు. యాదాద్రి జిల్లా పోచంపల్లి మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో మార్చి 29న నిర్వహించే భగత్ సింగ్ వర్ధంతి సభ కరపత్రం, పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుమార్, సిద్దేశ్వర్, ప్రవీణ్ లు మాట్లాడుతూ పి.డి.ఎస్.యూ, పి.వై.ఎల్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మార్చ్ 23 నుండి 30 వరకు రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో కాగడాలు కొవ్వొత్తులతో ప్రదర్శనలు, గ్రూప్, కార్నర్ మీటింగ్ లు, సభలు నిర్వహించాలని,మార్చి 29న పోచంపల్లిలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో జరిగే సభను ప్రజలు ముఖ్యంగా యువతరం పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని, ఈ దేశ స్వాతంత్ర్య పోరాటంలో తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన వీరులను తలచుకోవడం వారి ఆశయాల కోసం పోరాడటం ప్రస్తుత యువత మీద ఉన్న కర్తవ్యమని, నేడు కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల మధ్య కులమతాల పేరుతో మంటలు రాజేస్తూ దేశాన్ని విచ్ఛిన్నం చేసి అశాంతిని నెలకొల్పడానికి కుట్రలు చేస్తుందని, మణిపూర్ రాష్ట్రంలో మతం పేరుతో మంటలు పెట్టి రాష్టాన్ని రావణ కాష్టంగా మార్చివేసిందని, ఒక సంవత్సర కాలంలో కోటి ఉద్యోగ అవకాశలు కల్పిస్తామని చెప్పి నేడు ఉన్న ఉద్యోగానికి రక్షణ లేకుండా చేసిందని, ఉద్యోగం రాక నిరుద్యోగులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని, నిరుద్యోగుల సమస్యను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని, దేశ ప్రగతిలో యువతని భాగస్వామ్యం చేసుకోవలసిన పాలక ప్రభుత్వాలు,నేడు డ్రగ్స్, పబ్స్,గంజాయి, మత్తు పదర్థాలతో యువ శక్తిని నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. పెట్టుబడి దేశాల ఆధిపత్య పోరాటంలో భాగంగా మూడవ ప్రపంచం యుద్ధం వచ్చే సూచనలు ఉన్నాయని, కొత్తగా ఎన్నికైన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత నిరుద్యోగ యువతని లక్ష్యం చేసుకొని సంకెళ్లు వేసి దేశానికి తీసుకొచ్చి వదిలేస్తుంటే భారత ప్రధాని మోడీ ఎందుకు మౌనంగా ఉన్నాడో యువత ఆలోచన చేయాలనీ కోరారు. భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ఇచ్చిన స్ఫూర్తితో పోరాడాలని యువతరానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్. జిల్లా కోశాధికారి పగడాల శివ, జిల్లా నాయకులు ఎలగందుల సిద్ధులు, పోతగాళ్ల నర్సింహ, గోరుకంటి ముత్యాలు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# కొండేటి సుప్రియకు టాపర్ ఆఫ్ ది టీం గోల్డ్ మెడల్ అవార్డు



ఎమ్మెల్యే నాయిని,ఎమ్మెల్సీ ఎల్ రమణ చేతుల మీదుగా అవార్డు అందుకున్న సుప్రియ



**వర్ధన్నపేట ప్రతినిధి,22మార్చి,తరంగాలు:** టాపర్ ఆఫ్ ది టీం గోల్డ్ మెడల్ అవార్డు కొండేటి సుప్రియకు దక్కింది. శనివారం హైదరాబాద్ హిమాయత్ నగర్ లోని చైతన్య కాలేజ్ లో నిర్వహించిన 13వ స్నాతకోత్సవం కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట పట్టణానికి చెందిన ఆర్ఎంపి వైద్యులు డాక్టర్ కొండేటి శ్రీనివాస్ సువర్ణ దంపతుల కూతురు కొండేటి సుప్రియకు బెస్ట్ టాపర్ ఆఫ్ ది టీం గోల్డ్ మెడల్ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ ఎల్ రమణ,డాక్టర్ మూర్తి (ఎఫ్ఆర్ఈఎస్ లండన్ ) లు హాజరయ్యారు. కాగా టాపర్ ఆఫ్ ది టీం గోల్డ్ మెడల్ అవార్డుకు ఎంపికైన సుప్రియకు అతిథుల చేతుల మీదుగా అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా సుప్రియ తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కూతురుకు గోల్డ్ మెడల్ దక్కడం సంతోషంగా ఉందని భవిష్యత్ లో చదువులో మరింతగా రాణించి ఉన్నతమైన స్థానాన్ని పొందాలని అకాంక్షించారు.

# 68 కోట్ల బడ్జెట్ తో గీత కార్మికుల సంక్షేమం ఎలా చేపడుతారు

**-కేజీ కేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు**



**ఆలేరు ఆర్సీ, మార్చి 22(తరంగాలు):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి 68 కోట్లు మాత్రమే ప్రకటించారు. వీటితో గీత కార్మికుల అభివృద్ధి వారి సంక్షేమం ఎలా జరుగుతుందని ప్రభుత్వాన్ని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు ప్రశ్నిస్తున్నాము అని తెలిపారు. శనివారం రోజు ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం మండల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి విచ్చేసిన జయరాములు మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం పునరాలోచించి బడ్జెట్ పెంచాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. గీత కార్మికుల సేఫ్టీ కిట్టుల కోసమే రెండు వందల కోట్లు కావాల్సి ఉంది. బడ్జెట్ లో అధిక మొత్తంలో నిధులు కేటాయించకుండా వృత్తిదారులందరికీ ఎలా ఇస్తారు. ప్రమాదాలను ఎలా నివారిస్తారు అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేసి కల్లుగీత కార్మికుల యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడం కల్లుగీత కార్మికుల కుటుంబాలకు ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయల రుణాలు ఇవ్వడం కోసం. వృత్తిలో గాయపడిన మృతి చెందిన కుటుంబాలకు రావాల్సిన పెండింగ్ ఎక్స్గ్రేషియాలకు ఏడు కోట్ల రూపాయలను విడుదల చేయడం కోసం. ప్రతి గీత కార్మికునికి మోటార్ సైకిల్ ఇవ్వడం కోసం తదితర అవసరాలకు టాడి కార్పొరేషన్ కు కనీసం 2000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాము. గత బడ్జెట్లో కేటాయించిన డబ్బులు కూడా ఇప్పటివరకు విడుదల చేయలేదు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు. ఈ సమావేశంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు మల్లేశం, మండల గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ,మండల అధ్యక్షుడు రంగా సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు పంజాల నరసయ్య, సారా ఐలయ్య, జిల్లా నాయకులు తాళ్లపల్లి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు

# వరి రైతులు అప్రమత్తంగా ఉండాలి..





**-వరి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన- మండల వ్యవసాయాధికారిణి వాణి...**

**పాలేరు ఆర్సీ 22మార్చి (తరంగాలు).** కూసుమంచి,వరి సాగుచేస్తున్న రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి అన్నారు. శనివారం మండలంలోని లోక్యతండా గ్రామంలో వరిపొలాలను ఆమె రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరిలో కంకినల్లి ఆశించినట్లు గమనించడం జరిగిందని తెలిపారు. రైతులు అప్రమత్తమై నివారణకు స్పైరోమిసిఫెన్ 1మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. కొన్ని పొలాలలో అక్కడక్కడ మానిపండు తెగులు కూడా ఆశించినట్లు గమనించడం జరిగిందని అందుకు ప్రోపికొనజోల్ 1 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. వరిలో కాండం తొలిచే పురుగును కూడా గమనించడం జరిగిందని రైతులు సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టి పంటను కాపాడుకోవాలని కోరారు. కాండం తొలిచే పురుగు నారుమడి నుండి ఈనే దశ వరకు ఎప్పుడైనా ఆశించే అవకాశం ఉంటుందనీ నారు మడిలో ఆశిస్తే మొక్కలు, పిలక దశలో ఆశిస్తే మొవ్వులు ఎండి చనిపోతాయనీ అంకురం నుండి చిరు పొట్ట దశలో ఆశిస్తే, ఈనే దశలో గింజలకు పోషక పదార్థాలు అందక, గింజలన్నీ తాలు గింజలుగా మారి తెల్ల కంకులు ఏర్పడతాయని తెలిపారు. వ్యాప్తిని బట్టి, సస్యరక్షణ మందులైన క్వినాల్ ఫాస్ 2 మి.లీ లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ లేదా ఎసిఫేట్ 75 ఎస్.పి 1.5 గ్రా. లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 18.5 ఎస్.సి 0.3 మి.లీ లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్.పి 2 గ్రా. లేదా టెట్రానిలిప్రోల్ 0.5 మి.లీ లీటరు నీటికి కలిపి మందులను మారుస్తూ పిచికారీ చేయాలని సూచించారు. అదేవిధంగా వరికోతలు మొదలైన నేపథ్యంలో కోతల విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించడం జరిగింది. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# అన్నారం షరీఫ్ తైబజార్ వేలం ఖరారు



**పర్వతగిరి,22మార్చి,తరంగాలు:** పర్వతగిరి మండలంలోని అన్నారం షరీఫ్ తైబజార్ వేలం పాట ఖరారైనట్లు మండల పంచాయతీ అధికారి,అన్నారం షరీఫ్ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి పాక శ్రీనివాస్ తెలిపారు. శనివారం అన్నారం షరీఫ్ గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన తైబజార్ బహిరంగ వేలం పాటలో 5గురు సభ్యులు పాల్గొని వేలం పాట పాడారు. ఈ వేలంలో అన్నారం షరీఫ్ గ్రామానికి చెందిన షేక్ సమ్రీన్ సాలెహా అత్యధికంగా 37 లక్షల 65 వేలకు పాట పాడి టెండర్ దక్కించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటస్వామి, పంచాయతీ కార్యదర్శి మోహిన్,బిల్ కలెక్టర్ గుండా యాకయ్య,సిబ్బంది రాంచంద్రు,తదితరులు పాల్గొన్నారు.

# మాతృ అభయా ఫౌండేషన్ అనాథ పిల్లల ఆశ్రమంలో ఘనంగా మాన్విత్ గౌడ్ జన్మదిన వేడుకలు



**ఆలేరు ఆర్సీ, మార్చి 22(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన లోడి మౌనిక భాను గౌడ్ కుమారుడు మాన్విత్ గౌడ్ మొదటి పుట్టిన రోజు వేడుకలు మేడిపల్లిలోని మాతృ అభయా ఫౌండేషన్ అనాథ పిల్లల ఆశ్రమంలో శుక్రవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలోని పిల్లలకు బోజనాలు ఏర్పాటు చేయడంతో పాటు నోట్ బుక్స్, పెన్నులను అందజేశారు. వారు మాట్లాడుతూ తన కుమారుడి పుట్టిన రోజు వేడుకలు ఈ ఆశ్రమంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో లోడి అంజయ్య గౌడ్,రాములు గౌడ్, భాస్కర్, అనిల్, గోపీనాథ్ గౌడ్ ,ప్రవీణ్ ,మధు ,సాయి ,పవన్, సాయి ,యశ్వంత్ ,నిక్షిత్ ,దీపక్, తదితరులు పాల్గోన్నారు.

# ప్రత్యేక అధికారుల పాలనల్లో కుంటుపడిన గ్రామాల అభివృద్ధి

**జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం**




**ఆలేరు ఆర్సీ, మార్చి 22(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం ముఖ్య నాయకుల సమావేశం శనివారం రోజు ఆలేరు లో జరిగింది. ఈ సమవేశమునకు ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం హాజరై మాట్లాడుతూ గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలనల్లో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడింది అని అన్నారు. గ్రామాల్లో అనేక సమస్యలు పేరుకపోయి ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుద్ధ్యం పడకేసిందని,వీధి లైట్లు, పరిశుభ్రత లేక కుక్కలు , కోతుల బెడదలతో ప్రజలు అనేక అవస్థలు పడుతున్న ప్రత్యేక అధికారుల పాలనలో పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. పటేల్ గూడెం శ్రీనివాసపురం గ్రామాలలో త్రాగునీరు లేక, గ్రామపంచాయతీ నుండి మిషన్ భగీరథ వాటర్ సప్లై లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వెంటనే అధికారులు పట్టించుకుని నీటి ఎద్దడిని తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు లేక గ్రామాల పరిస్థితి అస్తవ్యస్తంగా ఉన్నదని, తక్షణమే ప్రభుత్వం పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, మండల కార్యదర్శివర్గ సభ్యులు జూకంటి పౌలు, నల్ల మాస తులసయ్య, మండల కమిటీ సభ్యులు మిట్ట శంకరయ్య, అందె అంజయ్య, చౌడబోయిన యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



**ఆలేరు ఆర్సీ, మార్చి 22(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామానికి చెందిన ఓరిగంటి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సామజిక వేత్త, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు,డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మృతుడీ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరమా ర్శించి 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో ఆ కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు వరిగంటి రమేష్ గౌడ్, టిఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి బొమ్మరపు బాలరాజు, రాంపల్లి మల్లేష్, వరివంటి కృష్ణ, ఓరిగంటి నాగరాజు, కృష్ణ, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో దోపిడీ పై ఉద్యమించాలి



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 22 తరంగాలు:** దోపిడీ లేని వ్యవస్థ కోసం ఉద్యమించి తమ ప్రాణాలను అర్పించిన షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవుల స్ఫూర్తితో నేటి యువత పోరాడాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని మాస్ లైన్ పార్టీ కార్యాలయం లో నిన్న పి వై ఎల్,పి డి ఎస్ యస్ రాష్ట్ర కమిటీ ల పిలుపులో భాగంగా భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవుల 94వ వర్ధంతిని పిడిఎసు జిల్లా కార్యదర్శి బోట్ల గౌతం అధ్యక్షత వహించి నారు. కొత్తపల్లి రవి మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశ స్వతంత్రం కోసం యుక్త వయసులో ఉన్న భగత్ సింగ్ లాంటి వారు అనేక మంది విప్లవ వీరులు ఉరికంబానికేక్కడం జరిగిందని అన్నారు. తెల్ల దొరలు వెళ్లి నల్ల దొరలు గద్దెనెక్కే బూటకపు స్వతంత్రం వద్దు అంటూ గర్జించి సామ్యవాద, సోషలిస్టు దేశం కావాలంటూ నినదించిన మహా గొప్ప వీరులని అన్నారు. కులం, మతం వద్దు అంటూ అందరూ సమానమే అంటూ సమ సమాజం కోసం కలలుగన్న మహా గొప్ప వీరుడు భగత్ సింగ్ అని కొనియాడారు. 23 సం" యువ ప్రాయం లోనే నా నెత్తురు వృధా కాదు, నేను ఎందుకు నాస్తికుడినయ్యాను అంటూ మంచి విశ్లేషణ తో కూడిన రచనలు చేసాడని రవి తెలిపారు. నేడు దేశంలో మత కల్లోలాలు సృష్టిస్తూ దేశాన్ని రక్తపాతం లోకి కేంద్ర ప్రభుత్వం నెట్టుతుందని ఆరోపించారు. హిందూ,ముస్లిం,క్రిస్టియన్ల మధ్యన విభేదాలు సృష్టించి గొడవలు సృష్టించి తమ స్వార్థం కోసం యువతను పక్కదారి పట్టించడం జరుగుతుందని అన్నారు. దేవుని పేరుతో రాజకీయం చేస్తూ ఆదాని, అంబానీ లాంటి వాళ్లకు వేలకోట్ల రూపాలు దేశ సంపదను దోచిపెడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా యువత, విద్యార్థులు ఆలోచించి కుల, మత, దోపిడి లేని నవ సమాజాన్ని నిర్మించుకునే బాధ్యత తమ పై ఉందని కోరారు. సిపిఐ ఎంల్ మాస్ లైన్ మహబూబాబాద్ డివిజన్ సహాయ కార్యదర్శి బిళ్లకంటి సూర్యం, ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) కండాల రంగయ్య లు మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీలను విస్మరిస్తుందని అన్నారు. వార్షిక బడ్జెట్లో ఉద్యోగ భృతి ఎందుకు ప్రతిపాదించలేదని ప్రశ్నించారు. అఖిల భారత ప్రగతి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మగాని సత్యం తో పాటుగా. యాకయ్య లచ్చయ్య అశోక్ ప్రవీణ్ విజయ్ ప్రీతం రాజ్ ప్రవర్ష రాము రోహిత్ శ్రీరాములు చరణ్ సమీర్ రెడ్డి హాజరై ప్రసంగించారు.

# గొర్రెల షెడ్ ను కాల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి





-బాధితుడికి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి

-బీజేపీ రాష్ట్ర నాయకులు,వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు



**వరంగల్ ప్రతినిధి ,22మార్చి,తరంగాలు:** గొర్రెల షెడ్ ను అతికిరాతకంగా కాల్చి వేసిన వారిపై చర్యలు తీసుకొని భాధితునికి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు,వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు కోరారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఖిలా వరంగల్ చింతల్ గ్రౌండ్ ప్రాంతంలో శు క్రవారం రాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు అక్కడే ఉన్న గొర్రెల షెడ్డును అతి కిరాతకంగా కాల్చి వేశారు. షెడ్డులో సుమారుగా 400 పైచిలుకు గొర్రెలు కాలి బూడిదయ్యాయి. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు,వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు సంఘటన స్థలాన్ని చేరుకొని అగ్నికి ఆహుతైన గొర్రెల షెడ్డును పరిశీలించి,బాధితులను పరామర్శించి ఈ సంఘటన వెనుక ఎవరున్నారు వారిపై తగిన చర్యలు తీసుకొని ప్రభుత్వం వీరికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్,జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎలబోయిన చంద్రమోహన్,డివిజన్ అధ్యక్షులు అంకాల జనార్ధన్,బీజేపీ నాయకులు ఇనుముల అరుణ్,అమర్ గౌడ్,వేల్పుల నందు,తాళ్లపల్లి రమేష్,ప్రసాద్,రాజు,షాయబ్ షేక్,స్థానిక నాయకులు కొప్పుల క్రాంతి,తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు జెడ్పిటిసి రేసులో కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల)

-సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు



**ఆలేరు ఆర్సీ, మార్చి 22(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలం కూరెళ్ళ గ్రామానికి చెందిన కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల)సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తన సొంత మండలమైన ఆత్మకూరు ఎం జెడ్పిటిసి బరిలో ఉంటాడని గౌడ సామాజిక వర్గం బలంగా ఉన్న మండలం కావున రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ వాదం బలంగా ముందుకు తీసుకువెళ్లాలని గౌడ సామాజిక ప్రజలు తెలిపినారు. వాస్తవానికి కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల) గత ఆరు సంవత్సరాల నుంచి సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం అభివృద్ధి కోసం ప్రతి మండల కేంద్రంలో ఈ తెలంగాణ ప్రాంతాన్ని పరిపాలించిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలను మండల కేంద్రంలలో ఏర్పాటు చేయాలని గౌడుల యొక్క ఆత్మాభిమానాన్ని దెబ్బ తినకుండా వారి యొక్క ఆశయ సాధన కోసం పోరాటం చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ధర్మ బిక్షం యొక్క విగ్రహం సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటుచేసి అణిచివేయబడ్డ గౌడ సోదరుల యొక్క ఆశయాలను సాధించడమే లక్ష్యంగా బీసీ నినాదం బలంగా వినిపించాలనే లక్ష్యంతో బరిలోకి దింపాలని గౌడ సోదరులు ఆత్మకూరు ఎం మండలం వివిధ గ్రామాల ప్రజలు గౌడ సోదరులు ఈ ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని ఒక సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధన కోసం ముందుకు సాగుతున్న కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల )ను జడ్పిటిసి గా ఆత్మకూరు ఎం మండలం నుంచి కావాలని కోరుకుంటున్నారు. వాస్తవానికి కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల) అన్ని రాజకీయ పార్టీల యొక్క అండదండలతో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ఇప్పటికీ సొంత ఖర్చులతో వివిధ మండలాలలో సర్దార్ సర్వాయి పాపన్న నాలుగు విగ్రహాలను ఏర్పాటు చేసినారు. భువనగిరి కేంద్రంలో, మోత్కూరులో, యాదగిరిగుట్టలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలను డొనేట్ చేసినారు. రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

# శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆలేరు ప్రాంగణంలో జిల్లా స్థాయి యువ ఉత్సవాలు









**ఆలేరు ఆర్సీ, మార్చి 22(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో శనివారం రోజున నెహ్రూ యువ కేంద్రం యాదాద్రి భువనగిరి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువ ఉత్సవాలు ఆలేరు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రాణంగంలో గొప్పగా జరిగాయి. ప్రారంభ కార్యక్రమానికి అతిథులుగా కళాశాల కరస్పాండెంట్ ప్రభాకర చారి,యువ కేంద్రం కోఆర్డినేటర్ ప్రవీణ్ సింగ్, ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య, ఎన్సీసీ అధికారి దూడల వెంకటేష్, కళాశాల ప్రిన్సిపాల్ నవీన్, రాష్ట్ర ఉపాధ్యాయ నాయకులు నరేంద్ర స్వామి, వైస్ ప్రిన్సిపాల్ బాల లక్ష్మి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఉపన్యాసం, డ్రాయింగ్ సైన్స్ ఎగ్జిబిషన్ మరియు ఫోటోగ్రఫీ ప్రారంభించి సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. సుమారు 200 మంది కళాకారులు విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్యంగా కళాకారుల ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. తర్వాత ముఖ్య అతిథిగా వచ్చిన స్థానిక ఆలేరు ఎస్సై రజనీకర్ విజేతలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు ప్రశంస పత్రాలు నగదు బహుమతులు అందజేశారు. చివరగా నెహ్రూ యువ కేంద్రం బాధ్యులు సందీప్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# జిల్లాలో రబీ ధాన్యం కొనుగోళ్లకు 206 కేంద్రాలు ఏర్పాటు





**-రైతులకు అనుకూలంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి**
**-కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలి**
**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ ప్రతినిధి, 22 మార్చి, తరంగాలు:** జిల్లాలో రబీ ధాన్యం కొనుగోళ్లకు 206 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని,రైతులకు అనుకూలంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్,అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి 2024-25 ఎండాకాలం ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత అధికారులతో శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఖరీఫ్‌లో జిల్లాలో ఎక్కడా లోటుపాట్లు లేకుండా ధాన్యం కొనుగోలు చేశామన్నారు, ప్రస్తుత అంచనా ప్రకారం రబీకి సంబంధించి 2 లక్షల 14 వేల 513 మెట్రిక్ టన్నుల సన్నరకం, 44 వేల 912 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ధాన్యం.. మొత్తం 2 లక్షల 59 వేల 425 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.రైతులకు అనుకూలంగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ఉండాలని, కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్‌లో ఎంట్రీ చేసేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రాథమిక అంచనా ప్రకారం ఏప్రిల్ మొదటి రెండవ నుంచి వరి కోతలు ప్రారంభమవుతాయని, కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చే షెడ్యూల్ పకడ్బందీగా తయారు చేయాలని సూచించారు. జిల్లా సరిహద్దుల్లో అవసరమైన చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పొరుగు రాష్ట్రాల నుంచి సన్న రకం వడ్లు రాకుండా చూడాలన్నారు.కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, వేయింగ్, తేమ యంత్రాలు ఏర్పాటు చేయాలన్నారు. వేయింగ్, తేమ యంత్రాల పనితీరును చెక్ చేసి సర్టిఫై చేయాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో 3 ఫేస్ విద్యుత్ ఉండాలని అన్నారు. అవసరమైన గన్ని సంచులు, అకాల వర్షాల నుంచి పంటను కాపాడేందుకు వీలుగా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. కేంద్రాల వద్ద అవసరమైన మేరకు హమాలీలు ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీవో కౌసల్య దేవి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కిష్టయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా మారెటింగ్ అధికారి సురేఖ, జిల్లా సహకార అధికారి నీరజ తదితరులు పాల్గొన్నారు.

# ఫోక్సో బాధితుల ఖాతాల్లో రూ. 20.75 లక్షలు జమ

**-భరోసా సెంటర్ ను సందర్శించి భరోసా సేవలను సమీక్షించిన జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 22 తరంగాలు:**
మహబూబాబాద్ జిల్లా ఎస్పి శ్రీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ నేడు భరోసా సెంటర్‌ను సందర్శించి, అందిస్తున్న సేవలను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ చొరవ తో 2022 నుంచి 2024 వరకు భరోసా కేంద్రం ద్వారా 56 మంది బాధితులకు ప్రభుత్వం తరపున రూ. 20,75,000 (ఇరవై లక్షల డెబ్బై ఐదు వేల రూపాయలు) బాధితుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయడం జరిగింది. ఈ పరిహారం కేవలం మంజూరైన మొత్తం జిల్లా ఎస్పి గారి ప్రత్యేక ఆసక్తితో సంబంధిత అధికారులతో చర్చించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాయిదా పడకుండా వెంటనే విడుదల చేయించబడింది. ఇట్టి విషయం పై కృషి చేసిన డిఎస్పీ తిరుపతి రావు, రూరల్ సీఐ సరవయ్య ను ప్రత్యేకంగా అభినందించారు.

**పరిహార పంపిణీ వివరాలు:**
ఎఫ్ ఐ ఆర్ దశలో: 50 మంది బాధితులకు రూ. 12,50,000. చార్జీషీట్ దశలో: 23 మంది బాధితులకు రూ. 5,75,000. తీర్పు (జడ్జిమెంట్) దశలో: 5 మంది బాధితులకు రూ. 2,50,000.

**ఎస్పి సూచనలు, మరియు సమీక్ష:**

1. బాధితుల ఖాతాల్లోకి పరిహారం వేగంగా జమ చేయడానికి భరోసా యంత్రాంగం మరింత సమర్థంగా పని చేయాలని సూచించారు.
2. బాధితులకు మానసిక, లీగల్ కౌన్సెలింగ్‌ను మరింత బలోపేతం చేసి, వారికి తగిన సహాయం అందించాలి.
3. భరోసా కేంద్రం సేవల గురించి మరింత అవగాహన కల్పించేందుకు స్కూల్స్, కాలేజీల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.
4. మహిళలు, చిన్నారులు వేధింపుల నుంచి రక్షణ పొందేలా పోలీస్, భరోసా సిబ్బంది సమన్వయంతో పని చేయాలి అని అన్నారు.

**భరోసా కేంద్రం సేవలపై ఎస్పి ప్రశంసలు..**
జిల్లా ఎస్పి భరోసా కేంద్రం బాధితుల కోసం తీసుకుంటున్న చర్యలను అభినందించారు. బాధితులకు ఎప్పటికప్పుడు సహాయంగా ఉండాలని, వారి పట్ల సానుభూతితో వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా, భరోసా కేంద్రం ద్వారా పరిహారం పొందిన బాధితులు, ప్రభుత్వం అందిస్తున్న సహాయం గురించి హర్షం వ్యక్తం చేశారు. భరోసా కేంద్రం మహిళలు, చిన్నారుల రక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని, అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన సహాయం పొందేందుకు ప్రజలు దీనిని వినియోగించుకోవాలని ఎస్పి సూచించారు. ఈ కార్యక్రమంలో భరోసా టీం వారు జ్యోష్ణ, జయశ్రీ, పార్వతి, రేణుక, మౌనిక మరియు ఎస్బి సిఐ చంద్రమౌళి, రూరల్ సీఐ సర్వయ్య, రూరల్ ఎస్సై దీపికా, షీ టీం ఎస్సై సునంద మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# మహిళల సూపర్వైజర్లకు వర్క్ షాప్

**-సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహణ.**




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 22 తరంగాలు:**
శనివారం మహబూబాబాద్ పట్టణంలోని పత్తిపాక రోడ్డులో గల ఐఎంఏ హాల్లో సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమ శాఖ లో ని సీడీపీఓలు, సూపర్ వైజర్లు, బాలరక్ష భవన్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, ఉమెన్ హబ్, సఖి సెంటర్ సిబ్బందికి అడ్వకేసి సమావేశం మరియు సెన్సిటైజేషన్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మురళీధర్ పాల్గొని మాట్లాడుతూ, సంపూర్ణ సురక్ష కేంద్రం ద్వారా హెచ్ఐవి మరియు సుఖ వ్యాధులకు సంబంధించిన సేవలు అన్ని ఒకేచోట ఉచితంగా లభిస్తాయని అంతేకాకుండా కన్సల్టేషన్ చికిత్స ఇతర సంబంధిత సేవలు కూడా ఉచితంగా అందుతాయని తెలిపారు. ఈ మధ్యకాలంలో క్యాన్సర్లు ఎక్కువగా వస్తున్నాయని,ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని అన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ కంట్రోల్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో అంగన్వాడి సెంటర్ల ద్వారా మహిళలకు, విద్యార్థులకు గర్భిణీ లకు, బాలింతలకు హెచ్ఐవి ఎయిడ్స్ సుఖ,లైంగిక వ్యాధుల పట్ల నిరంతర అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, సూపర్వైజర్ లుఅంగన్వాడీ కేంద్రాల ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నాగవాణి మాట్లాడుతూ సంపూర్ణ సురక్ష కేంద్రం ద్వారా మంచి కార్యక్రమాలు చేస్తున్నారని,ఇలాగే కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రవణ్, సిడబ్ల్యుసి మెంబర్ పరికి పండ్ల అశోక్,సి ఎస్ ఓ సారయ్య,సిడిపిఓలు, సూపర్ వైజార్లు, డి సి పి యు,చైల్డ్ హెల్ప్ లైన్ 1098,సఖి వన్ స్టాప్ సెంటర్ 181,ఉమెన్స్ హబ్, ఐసీటీసీ, పీపీటీసీటీ కౌన్సిలర్ లు, ల్యాబ్ టెక్నీషియన్స్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మద్దేమాన్ కుమార్ భార్య ట్రీట్ మెంట్ కోసం ఐదు లక్షల రూపాయల లెటర్ ఆఫ్ క్రెడిట్ ఇచ్చిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**ఆలేరు ఆర్సీ, మార్చి 22(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ 12 వ వార్డులోని వద్దేమాన్ కుమార్ భార్య అనారోగ్య రీత్యా నిమ్స్ హాస్పటల్ లో ట్రీట్ మెంట్ తీసుకుంటు ఉన్నందున చికిత్స నిమిత్తం వారి కుటుంబానికి ఆలేరు శాసన సభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య 5,00,000 ఐదు లక్షల రూపాయల(ఎల్ ఓ సీ) లెటర్ ఆఫ్ క్రెడిట్ ఇవ్వడం జరిగింది. వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. వారి వెంట ఆలేరు మున్సిపల్ 12 వార్డు కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కౌన్సిలర్ మల్లెల శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఒక మొక్క నాటి బ్రతికిస్తే అమ్మ ప్రేమతో సమానం

**హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 22 తరంగాలు:**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మమునూరికి చెందిన తన మా బావ ఎలియ కి పూల మొక్కలు ఇచ్చిన హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న. ఈ సందర్భంగా దైద వెంకన్న మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసంమే నా జీవితాన్ని అంకితం చేసి పూర్తి స్థాయిలో మొక్కలు నాటుతు. నాటిన మొక్కలను బ్రతికిస్తు. అన్ని సందర్భాల్లో మొక్కలు ఇచ్చే ఒక సంప్రదాయాన్ని పాటించి నిత్యం మొక్కలు ఇస్తున్నానని అన్నారు. నేను ఇచ్చిన మొక్కను వారి ఇంటి ఆవరణంలో మొక్కను నాటి ఆ ఫోటో పెట్టారని రాబోయే భావితరాలు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అన్నారు. కార్యక్రమంలో ఏలీయా తమ్ముడు పాల్గొన్నారు.

# వేసవిలో ఉపాధి కూలీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

**-అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి**
**-ధర్మరావుపేటలో ఉపాధి హామీ పనుల పరిశీలన**





**గణపురం మార్చి 22 (తరంగాలు):**
వేసవిలో ఉపాధి హామీ పని స్థలాల వద్ద కూలీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. శనివారం ధర్మారావుపేట గ్రామం లో జరుగుతున్న రోడ్డు పనులను అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, డి ఆర్ డి ఓ, నరేష్ ఎంపీడీవో భాస్కర్ లు పరిశీలించారు. అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి కూలీలకు పలు సూచనలు చేశారు. కొలతల ప్రకారం కూలీలు పని చేసి రూ.300 వేతనం పొందాలని అన్నారు కూలీలు ఎండలో పనిచేయడం వల్ల వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా కూలీలకు సూచించారు. కూలీలకు ఓ ఆర్ ఎస్ పాకెట్ లను పంపిణీ చేశారు. వారి వెంట ఏపీఓ రాజు,పంచాయతీ కార్యదర్శి షఫీ, బి టి ఎఫ్ రాజశ్రీ, ఫీల్డ్ అసిస్టెంట్ సుజాత, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ జలాలపై అవగాహన సదస్సు









**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 22 తరంగాలు:**
భూగర్భజల శాఖ ఆధ్వర్యంలో శనివారం కురవి మండల కేంద్రం లోని రైతు వేదికలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి హాజరై మాట్లాడుతూ నీటి వృధాను అరికట్టాలని, ఇంకుడు గుంతల నిర్మాణం విరివిగా చేపట్టాలని, తద్వారా భూగర్భ జలాల సంరక్షణకు వీలవుతుందని తెలిపారు. భవిష్యత్ తరాల కోసం భూగర్భ జలాల సంరక్షణ పై దృష్టి సారించాలని తెలిపారు.
జిల్లా భూగర్భజలశాఖ అధికారి వేముల సురేష్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా వ్యవసాయ రంగం భూగర్భ జలాలపై ఆధారపడి ఉందని, ఈ పరిస్థితుల్లో భూగర్భ జలాలు,పెంపొందించేందుకు రైతులు పొలాల్లో వర్షపు నీరును ఒడిసి పట్టడానికి, నీటి కుంటల నిర్మాణాలను చేపట్టాలన్నారు. జిల్లాలో ప్రధానంగా,భూగర్భజలాల అదనపు వినియోగం మరియు వృధాను నియంత్రించడానికి, ఆరుతడి పంటలను ఎంచుకొని బిందు సేద్యం పద్ధతులను పాటించాలని తెలిపారు.బోర్ వెల్ పాయింట్ కోసం రైతులు కొబ్బరికాయ పద్ధతులు అనుసరించకూడదని, రైతులు భూగర్భ జల శాఖను సంప్రదిస్తే బోర్ వెల్ పాయింట్ కోసం శాస్త్రీయంగా సర్వే చేసి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. అవగాహన కార్యక్రమాలతో విద్యార్థుల ద్వారా వారి తల్లితండ్రులకు, ఇతర రైతులకు, మహిళలకు భూగర్భజల సంరక్షణ పద్ధతులు, నీటి పొదుపు వివరాలను తెలియ చెప్పాలనేదే తమ ప్రధాన ఉద్దేశ్యమన్నారు.భూగర్భజలాల ప్రాముఖ్యత, సవాళ్లు మరియు స్థిరమైన భూగర్భజల నిర్వహణ చర్యల గురించి విద్యార్థులకు వివరించారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు, విద్యార్థులచే జిల్లా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించి, వారికి బహుమతులను, అతిథుల ద్వారా అందచేయడం జరిగింది.జిల్లాలో భూగర్భ జలాలను ఉత్తమంగా నిర్వహిస్తున్నటువంటి మరియు భూగర్భజలాల వినియోగ రుసుమును విధిగా చెల్లిస్తున్నటువంటి విద్యా హెర్బ్, కంపెనీకి పరిశ్రమల విభాగంలో మైనింగ్ విభాగం గాయత్రి గ్రైనేట్స్, వ్యవసాయ శాఖ విభాగంలో భూక్య రవికుమార్, హార్టికల్చర్ విభాగం భాస్కర్, సన్మానం చేశారు.మండల రెవెన్యూ అధికారి సునీల్ రెడ్డి, మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ వీరబాబు, సహాయ భూగర్భజల అధికారులు శ్రీనివాస్, స్నేహ, చేతన్, సహాయ వ్యవసాయ అధికారి మురళి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## 16 మంది విద్యార్థులకు దృష్టిలోపం...



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 22 తరంగాలు:**
స్థానిక జిల్లా పరిషత్ గర్ల్స్ ఉన్నత పాఠశాల యందు ఆర్బిఎస్కే వైద్యాధికారి డాక్టర్ రమ్య ఆధ్వర్యంలో 400 మందికి స్క్రీనింగ్ చేయడం జరిగినది. ఈ స్క్రీనింగ్ లో భాగంలో 16 మందికి దృష్టిలోపం ఉన్నదని వారికి స్పెట్స్ ఆర్డర్ ఇవ్వగా పదిమందికి స్టేట్ వారు అందజేయడం జరిగినది. వాటిని దృష్టిలోపం ఉన్న పదిమందికి బాలికలకు స్పెటికల్స్ ఉచితంగా అందించడం జరిగింది. మిగతా వారికి త్వరలో రాగానే వారికి కూడా అందజేయడం జరుగుతుందని తెలియ చేసినారు. ఇట్టి కార్యక్రమంలో జడ్పి హెచ్ఎస్ హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు, టీచర్లు గిరిజ శ్రీవాణి, ఫార్మసిస్ట్ లక్ష్మి,ఏఎన్ఎం లావణ్య,మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## బడ్జెట్ పై ప్రతిపక్షాల విమర్శలు తగవు

**-యువజన కాంగ్రెస్ నాయకులు వట్టె.భరత్ కుమార్ రెడ్డి**



**చెన్నారావుపేట మార్చి 22 (తరంగాలు):**
ప్రజల మేలుకోరే బడ్జెట్ పై ప్రతిపక్షాల విమర్శలు తగవని యువజన కాంగ్రెస్ నాయకులు వట్టె భరత్ కుమార్ రెడ్డి అన్నారు.నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలంలోని ప్రజలకు రాజీవ్ యువ వికాసం,యువతకు స్వయం ఉపాధి కల్పించే విధంగా,రైతన్నలు, మహిళలకు లబ్ధి చేకూరే విధంగా రాష్ట్ర డెవలప్ మెంట్ కోసం అన్ని రంగాల ప్రజల శ్రేయస్సే పరమావధిగా బడ్జెట్ కేటాయింపులు చేయడం పట్ల నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు వట్టె. భరత్ కుమార్ రెడ్డి హర్షం వ్యక్తం చేసారు.ఈ మేరకు శనివారం ఆయన ప్రకటన విడుదల చేశారు. వ్యవసాయ,సంక్షేమ రంగానికి పెద్దపీట వేసి సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రజల డెవలప్ మెంట్ కావడం ప్రతిపక్ష పార్టీలకు మింగుడు పడడం లేదని భరత్ కుమార్ రెడ్డి ప్రకటనలో పెర్కొన్నారు.విద్యారంగానికి గత ప్రభుత్వం కంటే ఎక్కువ నిధులు కేటాయించి చిత్త శుద్ధి చాటిన రేవంత్ రెడ్డి నాయకత్వలోని ఇందిరమ్మ రాజ్యం పట్ల ప్రజల్లో వస్తున్న ఆదరణను చూడలేక ప్రతిపక్ష పార్టీలు బి, ఆర్ ,ఎస్, బిజేపీలు,తట్టుకోలేకఅవాకులు,చవాకులు పేలుతున్నారని యువనేత భరత్ కుమార్ రెడ్డి విమర్శించారు.

## నూతన గృహప్రవేశానికి
# హాజరైన మాజీ ఎమ్మెల్యే





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 22 తరంగాలు:**
బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దుగ్గి రమేష్ నూతన గృహ ప్రవేశం కార్యక్రమానికి హాజరై నూతన పట్టు వస్త్రాలు అందించినమహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్, డాక్టర్ సీతా మహాలక్ష్మి.దంపతులు ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం**



**వర్ధన్నపేట ప్రతినిధి,మార్చి 22, తరంగాలు:**
ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలన నిర్వహిస్తుందని వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం అన్నారు.శనివారం వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కుల్ల యాకాంతం మాట్లాడుతూ రైతులకు, యువకులకు,మహిళలకు లాభం చేకూరుస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించెందుకు ఉద్యమించే దిశగా అన్ని రంగాల శ్రేయస్సు కొరకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడ్జెట్ కేటాయించడం అభినందనీయమని అన్నారు. అదేవిధంగా రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి కల్పించే విధంగా చేయడమనేది కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ప్రభుత్వం కంటే విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ చిత్తశుద్ధి ఏంటో చూపారని అన్నారు. ఎస్సీ వర్గీకరణతో పాటు బీసీ రిజర్వేషన్లకు ఆమోదం తెలిపిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని ఆయన అన్నారు.

## స్టేషన్ ఘనపూర్ లో ఇందిరా
# వర్గీయుల మీడియా సమావేశం

**కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న, లేకున్నా ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నాం.**



**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 22,(తరంగాలు ):**
స్వల్ప ఓట్లతో ఇందిరా ఓటమిపాలైన పార్టీ అధికారంలోకి వచ్చిందనీ సంతోషపడ్డాం అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ కార్యకర్తల బ్రతుకులు బాగుపడతాయనుకున్నాం.వేరే పార్టీలో గెలిచి మా పార్టీలోకి వచ్చిన కడియం మాపై పెత్తనం చేస్తే ఎలా..?మేము జెండాలు మోసి జనాలను ముఖ్యమంత్రి సభకు తరలిస్తేకడియం వర్గీయులకు స్టేజి పాసులతో సహా వి ఐ పి,వి వి ఐ పి పాసులు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి చనిపోయిన కాంగ్రెస్ పార్టీని బ్రతికించింది ఇందిరా.ఇందిరా లేకపోతే స్టేషన్ ఘనపూర్ లో కాంగ్రెస్ లేదు.కాంగ్రెస్ లో ఉన్న వారికే మొదటి ప్రాధాన్యత అన్న కడియం మాట మార్చారు.మేం పదవులు కాంట్రాక్టర్లు అడగడం లేదు , పార్టీలో మమ్మల్ని గుర్తిస్తే చాలుఎమ్మెల్యే కడియం పద్ధతి మార్చుకోకపోతే గాంధీభవన్ కు వెళ్తాం .అవసరమైతే ఢిల్లీకి వెళ్లి ఆందోళన చేస్తాం.

## షెడ్యూల్ వర్గీకరణ బిల్లు ఆమోదంతో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విజయోత్సవాలు



**నడికూడ మార్చి22 (తరంగాలు)**
నడికూడ మండలం నార్లపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అసెంబ్లీలో 30 సంవత్సరాల కల సహకారమైన వేల మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అలుపెరుగని పోరాట పటిమతో షెడ్యూల్ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించిన తరుణంలో హనుమకొండ జిల్లా నడికుడ మండలం నార్లపూర్ ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శనిగరపు బచ్చన్ మాదిగ ఆధ్వర్యంలో విజయోత్సవాలు జరుపుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో నార్లపూర్ గ్రామ మాదిగ కుల పెద్దలు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, బ్లాకు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, ఎస్సీ సెల్ నడికుడ మండల అధ్యక్షుడు శనిగరపు సాంబయ్య, నడికూడ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబయ్య, మల్లేష్, మొండి గ్రామ కులస్తులు శ్రీధర్, శ్రీను, రాజయ్య, రమేష్, పోచయ్య, కాంతు సదానందం, రాజు, నరేష్ తదితరులు కృతజ్ఞతలతో పాల్గొన్నారు

# మహిళల ఫార్మసీ కళాశాల నందు షీ టీం, భరోస, సైబర్ క్రైమ్ లపై అవగాహన సదస్సు






**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 22 తరంగాలు:**
మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానుసారంగా గవర్నమెంట్ మహిళల ఫార్మసీ కళాశాల, మహబూబాబాద్ నందు షీ టీం, భరోసా మరియు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని మహబూబాబాద్ షీ టీం ఎస్సై సునంద అన్నారు. ఈ అవగాహన కార్యక్రమం నందు భరోసా సెంట్రల్ కోఆర్డినేటర్ జోష్ణ మరియు భరోసా సపోర్ట్ పర్సన్ జయశ్రీ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఉమెన్ కానిస్టేబుల్ సుప్రజ షీ టీం సిబ్బంది అరుణ, పార్వతి, రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నందు గవర్నమెంట్ మహిళల ఫార్మసీ కళాశాల విద్యార్థినీలకు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. విద్యార్థులు ఈవిటీజింగ్, గుడ్ టచ్ బాడ్ టచ్ లపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియాలలో వ్యక్తిగత ఫోటోలు వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.
సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలి వివరించారు. సమస్య ఏదైనా ఎదురైనప్పుడు తక్షణ సాయం కోసం ఎమర్జెన్సీ నెంబర్ డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. మనకు తెలియని నెంబర్స్ నుండి మహిళలకు ఎవరి నుండైనా ఇబ్బందులు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే ధైర్యంగా షీ టీం వారికి సమాచార అందించాలని సూచించారు. కళాశాల నందు ఎలాంటి ర్యాగింగ్ చర్యలకు పాల్గొనకుండా విద్యార్థులందరూ తమ చదువుపై దృష్టి సారించాలని కోరారు. మా షీ టీం మొబైల్ నెంబర్స్ మరియు వాట్సాప్ నెంబర్స్ 871 2656 935 ఫిర్యాదు చేయవచ్చని ఫిర్యాదు చేసిన వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థినిలకు సమస్యలు ఎదురైనప్పుడు వారి కాలేజీ యాజమాన్యంతో మరియు షీ టీం తో పంచుకోవాలని అలా చెప్పుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలోనే నివారించవచ్చని వారు పేర్కొన్నారు. విద్యార్థిని విద్యార్థులందరికీ టి-సేఫ్ ( ట్రావెల్ సేఫ్) యాప్ గురించి ప్రతి ఒక్కరు దాని ఉపయోగించుకొని ప్రయాణాలలో సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ మహిళల ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపల్ ఎం స్వప్న రెడ్డి, వారి అధ్యాపక బృందం మరియు 150 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

# సెల్ఫ్ గవర్నమెంట్ డే ..శ్రీ వేద స్కూల్లో



**శాయంపేట మార్చి 22 (తరంగాలు)**
హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని పెద్దకొడపాక లోని శ్రీ వేద పాఠశాలలో శనివారం రోజున స్వయం పరిపాలన దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించగా విద్యార్థులు ఉపాధ్యాయులు గా మారి తరగతి గదులలో విద్యాబోధన చేశారు. అనంతరం ఉపాధ్యాయులుగా ఉన్న విద్యార్థులు సమావేశంలో మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అనేది సమాజంలో విలువలతో కూడుకొని ఉన్నదని, ఉన్నత మైనదని అన్నారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవంలో ప్రధానోపాధ్యాయులుగా కొయ్యడ శివ, డీఈవోగా అయాన్, డిప్యూటీ డిఈఓ గా హర్షిని, ఎంఈఓగా హరిణి, ఉపాధ్యాయులుగా శ్రీ సాక్షిత్, కార్తీక్, హిమశ్రీ, మేఘన, హార్దిక్ కుమార్, అవంతిక, వర్షిత్ తదితరులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వేద, ప్రియాంక, కీర్తి రెడ్డి పాల్గొన్నారు.

# ప్రవీణ్ మాదిగ ను పరామర్శించిన గోవింద్ నరేష్ మాదిగ



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 22 తరంగాలు:**
మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం,వి ఎస్ లక్ష్మీపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద నరేష్ మాదిగ,,,ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోలేపాక ప్రవీణ్ మాదిగ తండ్రి పోలేపాక వెంకన్న దినాలకు హాజరై ఆ కుటుంబానికి మనోధైర్యం కల్పించి కుటుంబాన్ని ధైర్యంగా ఉండాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జాతీయ నేత వేల్పుల సూరన్న మున్నూరు కాపు కడార్ల నవీన్ ఎమ్మెస్ పి రాష్ట్ర నాయకులు,ఛాతల్ల రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి,శాగంటి రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు. పోలేపాక ఎల్లయ్య మాదిగ ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు .మీర్యాల శ్రీనివాస్ మాదగ. పెదమాముల అంజిబాబు. దురు.శ్రీపాల్ మాదిగ,ఐనాల. వెంకన్న మాదిగ, మల్లెపాక వెంకన్న మాదిగ, మల్లెపాక మధు మాదిగ,గుగ్గిళ్ళ.నవీన్ మాదిగ,మేడి ప్రశాంత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రత్నలో ఘనంగా స్వయంపాలన దినోత్సవం

**తరంగాలు/సంగెం**
మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన శ్రీరత్న పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రస్మా జిల్లా ఉపాధ్యక్షులు, శ్రీ రత్న విద్యాలయం కరస్పాండెంట్, ప్రిన్సిపల్ మచ్చిక వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠశాలను ఎంతో సక్రమంగా నిర్వహించారని కొనియాడారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా పాఠశాల కరస్పాండెంట అండ్ ప్రిన్సిపల్ భవ్య, దివ్యాలు ఉదయాన్నే లేచి పాఠశాలకు చేరుకొని నిజమైన కరస్పాండెంట్ ప్రిన్సిపల్ లాగా వ్యవహరించారని వారిని అభినందించారు. ఉపాధ్యాయునిలుగా మారిన విద్యార్థిని విద్యార్థులు తమ తమ సబ్జెక్టులలో ఎంతో



ప్రతిభ కనబరిచారని అన్నారు. భవిష్యత్తులో ఎవరు ఏ లక్ష్యాన్ని చేరాలనుకుంటున్నారో ఆ లక్ష్యం దిశగా అడుగులు వేసి నిబద్ధతతో, క్రమశిక్షణతో ఉపాధ్యాయులు చేసినటువంటి సూచనలు, సలహాలు తూచా తప్పకుండా పాటించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని తెలిపారు. ఈ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు అన్ని రంగాల్లో మారుతున్న కాలానికి అనుగుణంగా ముందుంటున్నారని, వారిని అందరికీ రూల్ మోడల్ గా నిలిపిన పాఠశాల అధ్యాపక బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మచ్చిక శ్రీలత, వైస్ ప్రిన్సిపల్ వనజ, ఉపాధ్యాయునిలు స్రవంతి, మంజుల, రమ్యశ్రీ, సునీత స్వయం పరిపాలన దినోత్సవ కరస్పాండెంట్ భవ్య, ప్రిన్సిపల్ దివ్య, కలెక్టర్ వర్ష, డీఈవో వినూత్న, ఎంఈఓ అద్విత, వైస్ ప్రిన్సిపల్ హన్సిత శ్రీ, ఉపాధ్యాయినిలుగా 24 మంది విద్యార్థులు వీరితోపాటు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే:సిపిఐ






**-ఎండిపోయిన వరి పంటలకు నష్టపరిహారంగా రైతాంగానికి 30,000 ఇవ్వాలని సిపిఐ పార్టీ డిమాండ్**

**ఆలేరు ఆర్సీ, మార్చి 22(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం కాటేపల్లి గ్రామ శాఖలో మోటాకొండూరు మండల సమితి సమావేశం కామ్రేడ్ మచ్చ సూర్యనారాయణ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నిరంతరము పేద ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలను పరిష్కారం కొరకు పని చేసేది కమ్యూనిస్టు పార్టీలేనని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజ వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు ఎండగడుతూ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను అమలులో సిపిఐ పార్టీ పోరాటాలు ఉద్యమాలు నిర్వహిస్తూనే పేద ప్రజల హక్కుల కొరకు నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నామని అన్నారు. రైతులు ఎక్కువగా వరి పంటలు వేయడం ద్వారా కరెంటు ప్రాబ్లం ద్వారా రైతాంగము నీరు అందక బోర్లలో నీరు లేక ఎండిపోతున్నాయని ఎండిపోయిన వరి పంటలను మండల స్థాయి అధికారుల ద్వారా పరిశీలన చేసి నష్టపరిహారం 30,000 రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ గ్రామ శాఖలలోపార్టీ నిర్మాణము ప్రజా సంఘాల నిర్మాణము ప్రజా సమస్యలపై ప్రజల హక్కుల కొరకు ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజా చట్టాలను అమలు పరచడంలో సిపిఐ పార్టీ ప్రధాన పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ కార్యదర్శి గాదగాని మాణిక్యం, సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, మండల కార్యవర్గ సభ్యులు పసుపుల నరసింహ, మంచాల రాధమ్మ, పైళ్ళ రామ్ రెడ్డి, శనిగరం భాగ్యమ్మ ,బొంగు బిక్షం, నల్ల రాములు, యువజన సంగం నాయకులు బోలగాని అశోకు, బీరకాయల మధు, మచ్చ సూర్యనారాయణ ,బుడిగం సుదర్శన, మంచాల పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టులతో ప్రశ్నించే గొంతుకలను ఆపలేరు

**బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు**




**నర్సంపేట మార్చి 22 తరంగాలు:**
రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతుకలను అడ్డులేరని బి.ఆర్.టి .యు జిల్లా అధ్యక్షుడు గోనె యునెరాజు అన్నారు. 73వ షెడ్యూల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కి పిలుపునివ్వడంతో శనివారం ఉదయాన్నే పోలీసులు ఇండ్లలోకి వచ్చి అక్రమంగా అరెస్టు చేసి నర్సంపేట పోలీస్ స్టేషన్ కు తరలించడం దారుణమని యువరాజు అన్నారు. ఈ సందర్భంగా గోనె యువరాజు అనంతగిరి రవి గుంపెల్లి మునీశ్వర్ లు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో హక్కుల కోసం శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు తెలియజేస్తుంటే ప్రభుత్వం పోలీసు వాళ్ళని ఉపయోగించి అక్రమ అరెస్టులు చేయడం దారుణమని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అమలకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని వాటి అమలు కోసం కార్మికులు ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పలేక నిర్బంధాన్ని ప్రయోగించి కార్మిక ఉద్యమాలను అణిచివేయాలని చూడడం రాష్ట్ర ప్రభుత్వ అవివేకం అని తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గ పోరాటాలను అణిచివేస్తే ఏమి జరిగిందో పాలన చేయాలని హితవు పలికారు ఉద్యమాలను అణిచివేయాలని ప్రభుత్వం చూస్తే అంత వ్యతిరేకత ప్రజల్లో వస్తుందనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించుకోవాలని కోరారు.

# సబ్సిడీపై అందచేయనున్న వ్యవసాయ యంత్ర పరికరాలు




**ఆలేరు ఆర్సీ, మార్చి 22(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శనివారం రోజున పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ యాంత్రికరణ పథకం కింద ఆత్మకూరు ఎం మండలానికి ఐదు బ్యాటరీ స్ప్రేయర్లు, ఐదు పవర్ స్ప్రేయర్లు,2 రోటోవేటర్లు, 1 సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్, 2 డిస్క్ హారో 1 పవర్ టిల్లర్ 50 % శాతం సబ్సిడీ మీద మంజూరు చేయడం జరిగిందని రైతులందరు తేదీ: 25-03-2025 లోపు పాసుబుక్ జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్ కాఫీలు జత చేసి దరఖాస్తు చేసుకోగలరని మండల వ్యవసాయ అధికారిని పూజా తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ పరికరాలకు సంబంధించి మొదటి ప్రాధాన్యతగా మహిళా రైతులకు ఉంటుందని తెలిపారు. ఈ దరఖాస్తులను పూర్తి చేసిన అనంతరం జీరాక్స్ కాఫీలు జతపర్చి మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో కానీ రైతు వేదికలో కానీ ఇవ్వగలరని మండల వ్యవసాయ అధికారిని పూజ పత్రికలకు విడుదల చేసిన ఒక్క ప్రకటనలో తెలియజేశారు.

# మోత్కుపల్లి బాలకృష్ణను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, మార్చి 22(తరంగాలు):** ఇటీవల ప్రమాదానికి గురై హైదరాబాద్ లోని మెడిసిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టిఆర్ఎస్వి యువ నాయకున్ని మాజీ ప్రభుత్వ విప్ తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి శనివారం రోజున పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్ కి సూచించడం జరిగినది. పరామర్శించిన వారిలో రాష్ట్ర విద్యార్థి విభాగం నాయకులు తుంగ బాలు , మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, సందిల భాస్కర్ గౌడ్, పల్లె సంతోష్ గౌడ్, మన్నె ప్రభాకర్ వరిమడ్ల బాలకృష్ణ, తదితరులు ఉన్నారు.

# కాల్వపల్లీ గ్రామంలో పదిహేను లక్షలతో సిసి రోడ్లు



**ఆలేరు ఆర్సీ, మార్చి 22(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నిధులతో కాల్వపల్లి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా కాల్వపల్లి గ్రామానికి బీర్ల ఐలయ్య సిసి రోడ్లుకు గానూ 15,00,000 లక్షల రూపాయలు సాంక్షన్ చేయడం జరిగింది. పనులు వేగంగా జరుగుతున్నాయి. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాల పాలనలో కేవలం కాల్వపల్లి గ్రామానికి 20 లక్షలు మాత్రమే సీసీ రోడ్లకు కేటాయించారు. ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ పాలనలో కేవలం 15 నెలల పాలనలో కాల్వపల్లి గ్రామానికి 15,00,000 లక్షల రూపాయలు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయం. త్వరలో ఇంకొక 20 లక్షల రూపాయలు సిసి రోడ్లకుగాను మరొక 20 లక్షల రూపాయలు అండర్ డ్రైనేజీకి కేటాయిస్తానని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట ఇవ్వడం జరిగింది. కాల్వపల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని 15 నెలలలో 15 లక్షల రూపాయలు కేటాయింపులు చేసినందుకు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి కాల్వపల్లి కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం ని సద్వినియోగం చేసుకోవాలి





**-అడిషనల్ కలెక్టర్ ఎల్ విజయలక్ష్మి**

**గణపురం,మార్చి22 తరంగాలు:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్ ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ ఎల్ విజయలక్ష్మి అన్నారు. గణపురం మండలం చేల్పూరు గ్రామపంచాయతీ లో శనివారం ఎల్ఆర్ఎస్ పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అద్భుతమైన అవకాశాన్ని కల్పించిందని ఎల్ఆర్ఎస్ కట్టే ఫీజుపై 25% రాయితీని ప్రకటించింది అన్నారు. ప్రజలందరూ ఎల్ఆర్ఎస్ కట్టి తమ భూములను క్రమబద్ధీకరించుకోవాలని ఆమె కోరారు. ఎవరికైనా ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ సంప్రదించాలన్నారు. ఎల్ ఆర్ఎస్ కట్టడం వల్ల భవిష్యత్తులో బిల్డింగ్ పర్మిషన్లు సులభంగా తీసుకోవచ్చు అన్నారు. మార్చి 31 వరకు మాత్రమే 25% రాయితీ అవకాశం ఉందని కావున ప్రజలందరూ గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నరేష్, ఎంపీడీవో భాస్కర్, టీపిఓ సునీల్, పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల్లోనే ఐటిఐ కాలేజీ నిర్మించాలి.






తిరుమలాయపాలేం. 22 మార్చి (తరంగాలు ) తిరుమలాయ పాలేం మండలం లో ఆక్రమణకు గురవుతున్న 254 సర్వేనెంబర్ భూముల్లో ఐటిఐ కాలేజీని నిర్మించాలి.అట్టి భూములను సందర్శించిన అఖిలపక్ష నాయకులు మండల కేంద్రంలో ప్రభుత్వ ఐటి కళాశాల మంజూరు చేయడం జరిగింది. ఈ యొక్క కళాశాలను రోడ్డుకు దగ్గరలో ఉన్నటువంటి 254 సర్వే నెంబర్ ప్రభుత్వ భూముల్లో అయితే కళాశాల నిర్మిస్తే, దూరం నుంచి వచ్చే విద్యార్థులకు అందుబాటులో ఉపయోగం కారంగా ఉంటుందని ఆయన అన్నారు.ఎక్కడో ఊరు చివరలో నిర్మిస్తే విద్యార్థులు రాకపోకలకు ఇబ్బందులు కలుగుతాయని, అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూమిలో ఐటిఐ కళాశాల మంజూరు చేసి నిర్మించాలని, అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. మీ యొక్క భూములను వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు ప్రభుత్వ భూములను శనివారం ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ కూడా సందర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, తిమ్మిడి హనుమంతరావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, బి ఆర్ ఎస్ మండల నాయకులు కొమ్ము వీరబాబు, గంట కృష్ణ, వైఎస్ఆర్సిపి నాయకులు బాలాజీ , బిఎస్పి నాయకులు కొమ్ము పుల్లయ్య, గద్దర్, నాగేశ్వరరావు ,గుగ్గిళ్ళ అశోక్, సోము పొంగు రాము, కాంపాటి బాబురావు, కాంగ్రెస్ నాయకులు వీరన్న తదితరులు పాల్గొన్నారు....

# రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**-చందుపట్ల రాజిరెడ్డి పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్**




**పరకాల మార్చి 22 (తరంగాలు)** ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో జరిగిన బడ్జెట్ కేటాయింపుల్లో భాగంగా వ్యవసాయ రంగానికి అత్యధికంగా 24, 439 కోట్ల రూపాయలను ,రైతు భరోసాకు 18000 కోట్లను పశుసంవర్ధక శాఖకు 1674 కోట్లను కేటాయించి రైతులకు మేలు చేసే విధంగా బడ్జెట్ ను కేటాయించటం సంతోషకరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర్ రావు కి పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి కి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు లకి కృతజ్ఞతలు తెలియజేస్తూ. శనివారం పరకాల వ్యవసాయ మార్కెట్ లో జరిగిన సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అధ్యక్షతన మరియు పాలకవర్గ కమిటీ పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తూ అనంతరం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ల చిత్రపటాలకు పాలభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి అత్యధిక బడ్జెట్లో కేటాయించడం ఎంతో సాహెూపేతమైన నిర్ణయం తీసుకోవడం అని రైతును రాజు చేయడమే లక్ష్యంగా ఈ ప్రజా పాలన ప్రభుత్వం నడుచుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ ( బుజ్జన్న) డైరెక్టర్స్ బొమ్మ కంతి రుద్రమదేవి, నల్లెల్ల కుమారస్వామి, పెండెల కుమారస్వామి, దాసరి బిక్షపతి, బుడిమే రాజయ్య,శానం కుమారస్వామి, వైద్యుల వెంకటరాజు రెడ్డి, భోగం కమల, ఎండి రంజాన్ ,స్వామి రావు, పరకల , నడికూడా శాయంపేట మండలాలకు చెందిన రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేడు తాజ్పూర్ లో డా.ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు, నిత్యావసర సరుకుల పంపిణీ



**ఆలేరు ఆర్సీ, మార్చి 22(తరంగాలు):** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు పాటిస్తున్న ముస్లిం కుటుంబాలకు ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత,సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో ఉన్న మజీద్ ఏ అబ్దుల్లా వద్ద నిత్యవసర సరుకులు పంపిణీ ఉదయం 10 గం ఉంటుందని మరియు ఇఫ్తార్ విందు సాయంత్రం 6.30 ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు తమ వంతు సహాయంగా అందించాలనే లక్ష్యంతో స్వచ్ఛందంగా సుమారు 110 కుటుంబాలకు వెయ్యి రూపాయల విలువల గల నిత్యవసరాలు సరుకులు అందజేస్తున్నట్లు మరియు ఇఫ్తార్ విందులో పెద్ద ఎత్తున ముస్లిం సహెూదరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# రాజకీయాల్లో మహిళల పాత్ర కీలకమైంది






పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి




**దేవరుప్పుల, మార్చి 22, తరంగాలు:** రాజకీయాల్లో మహిళల పాత్ర కీలకమైందని పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం దేవరుప్పుల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాల మహిళ అధ్యక్షులతో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి మహిళల భాగస్వామ్యం అవసరమని అన్నారు. ప్రతి మహిళా అధ్యక్షురాలు తమ గ్రామంలో పార్టీ కార్యక్రమాలు, ప్రజల సమస్యలు, అభివృద్ధి పనులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పార్టీ కార్యాచరణలో మహిళల భాగస్వామ్యం. మహిళలూ నాయకత్వ పదవులు పొందాలని, పాసివ్‌గా కాకుండా యాక్టివ్‌గా పార్టీలో భాగం కావాలని ఆమె ఆకాంక్షించారు. గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మహిళా అధ్యక్షులు పక్కాగా సమాచారం కలిగి ఉండాలని, సమస్యలను ఉన్నతస్థాయికి తీసుకెళ్లే బాధ్యతను నిర్వహించాలని చెప్పారు. ప్రతి బూత్‌లో పార్టీ బలపడేలా కార్యాచరణ రూపొందించాలని, మహిళల ద్వారా ఓటర్లతో నేరుగా సంబంధాలు పెంపొందించాలని సూచించారు. పార్టీ తరఫున చేసే సేవా కార్యక్రమాలలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచాలని, అది ప్రజలతో సంబంధాలను బలోపేతం చేస్తుందని తెలిపారు. పార్టీ కార్యకలాపాల్లో తనకు వచ్చిన అనుభవాలను షేర్ చేస్తూ, మహిళలు రాజకీయాల్లో ఎదుర్కొనే సవాళ్లు, అవగాహనలపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశం చివర్లో, అన్ని గ్రామాల మహిళా అధ్యక్షుల అభిప్రాయాలు విన్నారు మరియు రాబోయే కార్యాచరణపై స్ఫూర్తినిచ్చే సూచనలు చేశారు. మహిళల నడుమ సంఘీభావం పెరిగేలా పిలుపునిచ్చారు.

# ఉప్పల్ నుండి నారపల్లి ఫ్లైఓవర్ పనులను వెంటనే పూర్తి చేయాలి

**-సిపిఐ ఎం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**
**-ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఐఎం ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ**
**-కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన పనులు పూర్తికాక ప్రజలకు ఇబ్బందులు**




**మేడిపల్లి మార్చి 22, తరంగాలు:** ఉప్పల్– నారాపల్లి ఫ్లైఓవర్ పనులు వెంటనే పూర్తిచేయాలని చెంగిచర్ల చౌరస్తా నుండి ఉప్పల్ రింగ్ రోడ్ వరకు సిపిఐఎం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ హాజరై పాదయాత్ర ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ ఉప్పల్ – నారాపల్లి (మేడిపల్లి) ఫ్లైఓవర్ పనులు 2018 జూలైలో ప్రారంభించారు. 2020 జూలై నాటికి పూర్తి చేయాలి. కాని ఏడు సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ కేవలం 40శాతం పనులే పూర్తయ్యాయి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల పనులు పూర్తికాక ప్రజలు, వాహన దారులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. తక్షణమే పనులు పూర్తి చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు...సిపిఎం

## ఎస్పిఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో 10 ఇంకుడు గుంతలకు శ్రీకారం



**కుత్బుల్లాపూర్ ,మార్చి 22, తరంగాలు:** విలువైన ప్రతి నీటిబొట్టును ఆదా చేసి రేపటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎస్ పి ఆర్ ట్రస్ట్ ఫౌండర్ అంటే చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకొని గురువారం గాజులరామారం డివిజన్ చిత్తరమ్మ దేవి నగర్ లో ఎస్పిఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో 10 ఇంకుడు గుంతలకు స్థానికులతో కలిసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సొంటి రెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ నీటిని పొదుపు చేయకపోవడంతో పెరిగిన జనాభా కు సరిపడ నీరు అందక ఇప్పటికే జనం అల్లాడుతున్నారని తెలిపారు. భవిష్యత్తులో నీటి ఎద్దడి రావద్దు అంటే ప్రతి ఒక్కరూ విధిగా తమ ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి వర్షపు నీటిని భూమిలోకి వెళ్లే విధంగా బాధ్యత తీసుకోవాలన్నారు. ఇప్పటికే కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లో జగద్గిరిగుట్ట, సూరారం, గండి మైసమ్మ, నిజాంపేట్ ప్రాంతాలలో 1200 ఫీట్ల మేరా బోర్ వేసిన నీటి జాడలేదని ఆందోళన వ్యక్తం చేశారు. మన పూర్వీకులు ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి వెళ్లేటప్పుడు నీరు కావాలంటే కేవలం రెండు అడుగులు తవ్వి నీటిని ఉపయోగించుకునేదని, మానవుని నిర్లక్ష్యంతో నేడు అదే నీరు పాతాళానికి పడిపోయిందని పేర్కొన్నారు.

## కాలనీ సమస్యలపై కొలన్ హనుమంత్ రెడ్డికి వినతులు



**కుత్బుల్లాపూర్ ,మార్చి 22, తరంగాలు:** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 30 డివిజన్ పరిధిలోని మారుతీ ఎలైట్ కాలనీలో సీసీ రోడ్, నీటి కెనాల్ లేకపోవడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు శనివారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వారి సమ్యసపై సానుకూలంగా స్పందించి పై అధికారులతో మాట్లాడి సమస్యని త్వరగా పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ టేకుల ప్రవీణ్ రెడ్డి, కాలనీ సభ్యులు నరేష్, మురళి, తేజ, మధు, మురళి, కొండయ్య, మధు, శివ కుమార్, వెంకీ , జైయేంద్ర, జ్ఞానేశ్వర్, మహార్మిషర్ పాల్గొన్నారు.

## రెవెన్యూ శాఖలో10,954 ఉద్యోగాలు

**తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయంజీపీవో పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఆర్థికశాఖ ఉత్తర్వులు జారీ**

**హైదరాబాద్ మార్చి 22 తరంగాలు** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది. తెలంగాణలో గ్రామ పరిపాలనను మరింత పటిష్ఠం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెవెన్యూ శాఖలో కొత్తగా గ్రామ పాలన అధికారుల (GPO ) పోస్టులు మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. నూతన గ్రామ రెవెన్యూ అధికారులు వ్యవస్థకు జీపీఓగా నామకరణం చేసింది. మొత్తం 10,924 పోస్టులను మంజూరు చేసింది. మాజీ వీఆర్వోలు, మాజీ వీఆర్ఎల నుంచి ఆప్షన్లు తీసుకుని వీటి నియామకాలు చేపట్టను న్నారు. గతంలో వీఆర్వోలుగా పనిచేసి ప్రస్తుతం పలుశాఖల్లో ఉన్న 6 వేల మందిని గ్రామ పంచాయతీ పాలనాధికారులుగా నియమించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. అదనంగా మరో 4వేల పోస్టులకు ప్రభుత్వం అప్లికేషన్లు తీసుకోనున్నట్లు తెలుస్తోంది

## 1’50’000 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి(ఎల్ ఓ సి) అందజేత

**కూకట్ పల్లి ,మార్చి 22, తరంగాలు:** కూకట్ పల్లి డివిజన్ లో నివాసం ఉంటున్న రామారావు S/o లక్ష్మయ్య. వయస్సు 51 సంవత్సరాలు, లివర్ సమస్యతో నిమ్స్ హాస్పిటల్ లో చేరడం జరిగింది. వారి కుమారుడు మిథిల్ కూకట్పల్లి లోని గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయం లో సంప్రదించగా వారికి కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిది కి అప్లై చేయడం జరిగింది. వారికి 1,50,000 రూపాయల ఎల్ ఓ సి మంజూరు అయ్యింది..ఆ ఎల్ ఓ సి లెటర్ ను కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు చేతుల మీదుగా రామారావు భార్య అంజమ్మ మరియు వారి కుమారుడు మిథిల్ కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అంజమ్మ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బండి రమేష్ కి గొట్టుముక్కల వెంకటేశ్వరరావు కి కృతజ్ఞతలు తెలియజేశారు.



# టాలీవుడ్‌పై ఆశలు పెట్టుకున్న అవికాగోర్



చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ ద్వారా దక్షిణాది ప్రేక్షకులకు ఇష్టమైన నటిగా మారింది అవికా గోర్. బాలనటిగా బుల్లితెరపై సందడి చేసిన ఈ అమ్మడు.. ఇప్పుడు హీరోయిన్‌గా వెండితెరపై అలరిస్తుంది. ఈ అమ్మడి అందాలకు కుర్రాళ్ళ ఫిదా అవుతున్నారు. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. ఆ తర్వాత రాజ్ తరుణ్ నటించిన ఉయ్యాలా జంపాల సినిమాతో హీరోయిన్ గా వెండితెరకు పరిచయమైంది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇందులో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. సినిమా కూడా హిట్ కావడంతో వరుసగా అవకాశాలు వచ్చాయి. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సినిమాలు చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. గత కొద్దిరోజులుగా అవికా గోర్ తెలుగు సినిమాలకు దూరంగా ఉంటుంది. బాలీవుడ్ లో ఎక్కువగా ఫోకస్ పెట్టింది. అక్కడ సినిమాలు, వెబ్ సిరీస్ లు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇక ఇప్పుడు తెలుగులో మరోసారి అదృష్టం పరీక్షించుకుంది. అది సాయి కుమార్ హీరోగా షణ్ముఖ అనే సినిమాలో నటించింది. హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. ఆశించిన స్థాయిలో ఈ సినిమాలో ఆకట్టుకోలేకపోయింది. మరి ఈ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తుందా లేదా అన్నది చూడాలి.

# సమంత ఓటీటీలకే పరిమితమా..?

సోషల్ మీడియాలో నాన్ స్టాప్‌గా ట్రెండ్ అవుతోంది సమంత పేరు. ఇంత సడన్‌గా ఇప్పుడు ట్రెండింగ్‌లో ఎందుకున్నట్టు అని ఆరా తీస్తే ఆసక్తికరమైన విషయాలే బయటపడ్డాయి. అందులోనూ సమంత వారందరికీ థాంక్స్ చెప్పిన విషయాన్ని ఇష్టంగా షేర్ చేస్తున్నారు నెటిజన్లు. ఇంతకీ సామ్ థాంక్స్ ఎందుకు చెప్పినట్టు? చూసేద్దాం పదండి... సిటాడెల్ హనీ బన్నీని పూర్తి చేయడమే నేనందుకున్న పెద్ద అవార్డు అని ఓపెన్ అయ్యారు సామ్. సిటాడెల్ షూట్‌లో ఎన్నో సార్లు స్పృహ తప్పి పడిపోయిన విషయాన్ని మళ్లీ మళ్లీ గుర్తుచేసుకుంటున్నారు సూపర్‌లేటివ్ లేడీ సమంత. సిటాడెల్ సమయంలో తన సహనాన్ని తానే మెచ్చుకున్నట్టు చెప్పారు. మిమ్మల్ని మీరు మెచ్చుకోవడం కాదు మేడమ్... అవార్డులు కూడా మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తున్నాయని అంటున్నారు నెటిజన్లు. ఓటీటీ అవార్డుల వేడుకలో ఉత్తమ నటిగా అవార్డు తీసుకున్నారు సామ్. నామినేషన్లలో చాలా మంది సామ్‌కి ఇష్టమైన నటీమణులున్నారట.. అయినా తనకు అవార్డు రావడం ఆనందంగా ఉందంటున్నారు సామ్. సామ్.. నార్త్ కే పరిమితమవుతారా? ఓటీటీలకే ఫిక్సవుతారా? అంటూ రకరకాల వార్తలు వైరల్ అవుతున్నాయి. నిర్మాతగానూ ఓ స్టెప్ ముందుకేశారు సామ్. ఆమె ఇలాంటివి ఎన్ని చేసినా రాని హైప్.. జస్ట్ ఓ సినిమాకు సైన్ చేస్తే తమకు వచ్చేస్తుందన్నది ఫ్యాన్స్ ఫీలింగ్. ఇంతకీ సామ్.. ఫ్యాన్స్ మాటల్ని పట్టించుకుంటున్నట్టేనా...?

# మొదటి సినిమాలో ఏ హీరోతో డేట్ చేయొద్దని రూల్

## -నిధి అగర్వాల్



సవ్యసాచి సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది యువ కథానాయకి నిధి అగర్వాల్. ఈ సినిమా అనంతరం మిస్టర్ మజ్ను చేసిన కూడా రెండు సినిమాలు పెద్దగా బ్రేక్‌ని అందించలేకపోయాయి. అయితే పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'ఇస్మార్ట్‌శంకర్'తో బ్లాక్‌బాస్టర్ హిట్ కొట్టేసింది ఈ భామ. ఆ తర్వాత తెలుగుతో పాటు తమిళ చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే ఈ భామ తన కెరీర్ ప్రారంభంలో జరిగిన ఒక సంఘటన గురించి తాజాగా పంచుకుంది. తన మొదటి సినిమా టైంలో హీరోతో డేట్ చేయవద్దని చిత్రయనిట్ బాండ్ రాయించుకున్నారని తెలిపింది. బాలీవుడ్ సీనియర్ నటుడు జాకీ ష్రాఫ్ తనయుడు టైగర్ ష్రాఫ్ హీరోగా నటించిన 'మున్నా మైఖేల్' సినిమాతో బాలీవుడ్‌లో నా సినీ ప్రస్థానం మొదలైంది. ఈ సినిమాకు ఒకే చెప్పిన తర్వాత చిత్రయూనిట్ నాతో ఒక కాంట్రాక్ట్‌పై సంతకం చేయించింది. ఆ కాంట్రాక్ట్‌లో సినిమాకు సంబంధించి నేను పాటించాల్సిన నియమాలు ఉన్నాయి. అందులో'నో డేటింగ్' అనే షరతు కూడా ఉంది. దానికి అర్థం సినిమా కంప్లీట్ అయ్యేవరకు నేను హీరోతో నేను డేటింగ్ చేయకుడదని. అయితే ఇది చూడాకుండా నేను సంతకం పెట్టాను. తర్వాత ఈ విషయం తెలిసి నేను చాలా షాక్ అయ్యాను. నటీనటులు ప్రేమలో పడితే పనిపై శ్రద్ధ తగ్గుతుందని టీమ్ భావించి ఉంటుంది. అందుకే ఇలాంటి నిబంధనలు జోడించి ఉంటారని అనుకున్నానంటూ నిధి చెప్పుకోచ్చింది. సినిమాల విషయానికి వస్తే.. నిధి ప్రస్తుతం పవన్ కళ్యాణ్‌తో కలిసి 'హరి హర వీరమల్లు' చిత్రంలో నటిస్తుంది. ఈ చిత్రం మే 09న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# సూర్య రెట్రో నుంచి 'కనిమా' సాంగ్ రిలీజ్

మిళ నటుడు సూర్య దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు , కాంబోలో వస్తున్న తాజా చిత్రం రెట్రో . యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. పూజా హెగ్డే కథానాయికగా నటిస్తుంది. మలయాళ నటుడు జోజు జార్జ్, కరుణకరణ్, జయరామ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం సమ్మర్ కానుకగా మే 01న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేశారు మేకర్స్.రెట్రో నుంచి 'కన్నమ్మ' సాంగ్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. సంతోష్ నారాయణన్ స్వరపరిచిన ఈ గీతంలో అదిరిపోయే స్టెప్పులతో సూర్య- పూజల జంట ఆడియన్స్‌ను ఎంతగానో ఆకట్టుకుంటున్నారు. గ్యాంగ్‌స్టర్ మారిన ప్రేమికుడిని అతడి ప్రేయాసి ఎలా బయటికి తీసుకువచ్చింది. తన ప్రేయాసి కోసం కథానాయకుడు ఏం చేశాడు అనేది సినిమా స్టోరీ. సొంత నిర్మాణ సంస్థ 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై తన భార్య జ్యోతికతో కలిసి సూర్య ఈ సినిమాను నిర్మిస్తున్నాడు.




Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com